# ప్రజాజ్యోతి

నల్లగొండ-సూర్యాపేట యాదాద్రి భువనగిరి

గురువారం । 21 । మార్చి । 2024 పేజీలు: 9



## అంతర్ రాష్ట్ర చెక్ పోస్ట్ వాహన తనిఖీల్లో బారిగా పట్టుబడ్డ పేలుడు పదార్థాలు

జిల్లా ఎస్పి చందనా దీప్తి

2







# ధాన్యానికి మద్దతు ధర చెల్లించకుంటే మిల్లులను సీజ్ చేస్తాం..

పంట నష్టాన్ని అంచనా వేసి, రైతులకు నష్టపరిహారం అందిస్తాం

అవసరమైతే ప్రభుత్వమే ధాన్యాన్ని కొనుగోలు చేస్తుంది

జగన్ వద్ద మోకరిల్లి కృష్ణ, గోదావరి నీళ్లను ఆంధ్రకు తరలించింది కేసీఆర్ ప్రభుత్వమే

మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి

మిర్యాలగూడ, మార్చి 20, (ప్రజాజ్యోతి): రైతుల ధాన్యానికి గిట్టుబాటు ధర చెల్లించకుండా, సకాలంలో దిగుమతి చేసుకోకుండా ఇబ్బందులకు గురి చేసే మిల్లులను సీజ్ చేస్తామని రాష్ట్ర రోడ్లు,భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి తీవ్రంగా హెచ్చరించారు. బుధవారం ..మిగతా 2లో

## ప్రతి ఒక్కరూ ఓటు హక్కు ఆయుధంగా వినియోగించుకోవాలి

18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరు ఓటరుగా నమోదు చేసుకోవాలి

ఓటు హక్కు ఉన్న వారు ఓటరు జాబితాలో వారి పేర్లను పోలింగ్ కేంద్రాన్ని ముందే చూసుకోవాలి

తనిఖీలు క్షుణ్ణంగా చేయాలని, ఏలాంటి ఇబ్బందులు లేకుండా చూసుకోవాలి

జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి దాసరి హరిచందన

2



## అటవీ భూమి హద్దులను పటిష్టంగా ఏర్పాటు చేయాలి

జిల్లా కలెక్టర్ ఎస్.వెంకట్రావు.



సూర్యాపేట కలెక్టరేట్, మార్చి 20(ప్రజాజ్యోతి):బుధవారం కలెక్టరేట్లోని కలెక్టర్ కాన్ఫరెన్స్ హాల్ నందు జరిగిన జిల్లా స్థాయి అటవీ పరిరక్షణ కమిటీ సమావేశంలో అటవి పరిరక్షణ కమిటీ చైర్మన్,జిల్లా కలెక్టర్ ఎస్ వెంకట్రావు మాట్లాడుతూ చింతలపాలెం రిజర్వ్ ఫారెస్ట్ లో ఉన్న డిస్-రిజర్వ్ చేయబడిన భూములను గుర్తించి వాటికి సరిహద్దులు నిర్ణఇంచాలని కలెక్టర్ సంబంధిత అధికారులకు సూచించారు.అటవీ భూములకు హద్దులు లేకపోవడం వలన గ్రామస్తులు అటవీ భూమిని ఆక్రమించడానికి ప్రయత్నిస్తున్నారని కావున ఫారెస్ట్, రెవెన్యూ,పోలీస్ అధికారులు అటవీ భూముల సంరక్షణ పై తగు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు.జాయింట్ కలెక్టర్,రెవెన్యూ,సర్వే,ఆటవి అధికారులతో సమావేశం నిర్వహించి అటవీ,రెవెన్యూ ప్రాంతాలను గుర్తించి సరిహద్దులను నిర్ణయించాలని కలెక్టర్ తెలిపారు.ఈ సరిహద్దులను ..మిగతా 2లో

## పెయిడ్ న్యూస్ పరిశీలనకై మీడియా సర్టిఫికేషన్ మానిటరింగ్ కమిటీ ఏర్పాటు

2



# అటవీ భూమి హద్దులను పటిష్టంగా ఏర్పాటు చేయాలి

మొదటి పేజీ తరువాయి...

గుర్తించడం ద్వారా క్షేత్రస్థాయిలో సమస్యను పరిష్కరించాలని కలెక్టర్ సూచించారు.కృష్ణ నదిలోని మట్టిని అక్రమంగా తరలిస్తున్న వాహనాలను సీజ్ చేయాలని,అట్టి వారిపై తగు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అటవీ,మైనింగ్,రోడ్డు రవాణా,రెవెన్యూ అధికారులకు ఆదేశించారు.ఇట్టి వారిపై అటవీ చట్టం ప్రకారం చర్యలు తీసుకోవాలని అలాగే ఎలాంటి పన్నులు చెల్లించకుండా అనధికారికంగా నడిచే వాహనాలపై చర్యలు తీసుకోవాలని సూర్యాపేట ఆర్టీవో సురేష్ రెడ్డి కి కలెక్టర్ ఆదేశించారు.జాన్ పహాడ్ దగ్గరలో ఉన్న పసుపు బోర్డు అడవి ప్రాంతంలో సాగర్ కాలువకు ఇరువైపులా ఉన్న అటవీ భూములలో సాగర్ నీటిని అక్రమంగా తరలించి అటవీ భూముల ఆక్రమణకు ప్రయత్నిస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని అటవీ,రెవెన్యూ,ఇరిగేషన్ అధికారులు పోలీసుల అధికారుల సహకారంతో భూములను తిరిగి స్వాధీనం చేసుకొనుటకు చర్యలు తీసుకోవాల్సిందిగా కలెక్టర్ పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ముందుగా కన్వీనర్ మరియు జిల్లా అటవీ అధికారి వి.సతీష్ కుమార్,సూర్యాపేట జిల్లాలోని ఉన్న అటవీ ప్రాంతం మరియు జిల్లాలోని అడవి ప్రాంతం గురించి మరియు అడవుల సంరక్షణలో ఎదుర్కొంటున్న సమస్యల గురించి వాటి యొక్క చాయ చిత్రాలను చూపిస్తూ వివరించారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ రాహుల్ హెగ్డే,జాయింట్ కలెక్టర్ రెవెన్యూ బిఎస్ లత,అడిషనల్ ఎస్పీ నాగేశ్వరరావు,డి టి డబ్ల్యూ ఓ శంకర్,ఆర్టీవో సురేష్ రెడ్డి,జిల్లా మైనింగ్ అధికారి సుధాకర్ రెడ్డి,తాసిల్దార్ టి సురేందర్ రెడ్డి అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

# అంతర్ రాష్ట్ర చెక్ పోస్ట్ వాహన తనిఖీల్లో బారిగా పట్టుబడ్డ పేలుడు పదార్థాలు

**జిల్లా ఎస్పి చందనా దీప్తి**



నల్లగొండ మార్చి 20(ప్రజాజ్యోతి): పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో ఎన్నికల కోడ్ అమలులో భాగంగా జిల్లా ఎస్పి చందన దీప్తి ఆదేశాల మేరకు నాగార్జున సాగర్ అంతర్ రాష్ట్ర చెక్ పోస్ట్ వద్ద వాహన తనిఖీలు మిర్యాలగూడ డిఎస్పీ రాజశేఖర రాజు పర్యవేక్షణలో సీఐ నాగార్జున సాగర్ బీసన్న, ఎస్ఐ సంపత్, హెచ్‌సీ వెంకటేశ్వర్లు, హెచ్.జి దౌలా వాహన తనిఖీలు నిర్వహిస్తుండగా బుధవారం తెల్లవారు జామున 4.30 గంటలకు ఒంగోలు మార్కాపూర్ నుంచి హైదరాబాద్ నార్సింగ్ వైపు వెళ్ళే %ూా 02 శ% 8272 నంబర్ గల వ్యాన్‌ను తనిఖీ చేయగా అందులో ఏటువంటి ఆధారాలు లేని 1450 కిలోల జిలెటిన్ స్టిక్స్, 3000 మీటర్ల పొడవు గల సేఫ్టీ ఫీజ్ మరియు వాహనానికి లైసెన్స్ లేకుండా తరలిస్తున్నట్లు గమనించి వ్యాన్‌తోపాటు డ్రైవర్ నాగేంద్రబాబును అదుపులోకి తీసుకుని విజయపురి టౌన్ పోలీస్ స్టేషన్ లో పేలుడు పదార్థాల చట్టం కింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టనైనదని తెలిపారు.

# ధాన్యానికి మద్దతు ధర చెల్లించకుంటే మిల్లులను సీజ్ చేస్తాం..

మొదటి పేజీ తరువాయి...

మిర్యాలగూడ మండలంలోని గూడూరు, వెంకటాద్రిపాలెం గ్రామాలలో నూతనంగా నిర్మించిన దేవాలయాలలో విగ్రహాల, ధ్వజస్తంభ ప్రతిష్టా మహోత్సవానికి ముఖ్యఅతిథిగా హాజర య్యేందుకు వస్తున్న ఆయన మార్గమధ్యంలో మహర్షి రైస్ మిల్ వద్ద రైతులు పడుతున్న ఇబ్బందులను చూసి ఆగి వారి వద్దకు వెళ్లి పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ మిల్లర్లు సిండికేట్ అయి మద్దతు ధర ఇవ్వటం లేదని, సకాలంలో కొనుగోలు చేయకుండా ఇబ్బందులకు గురి చేస్తున్నారని తెలపడంతో స్పందించిన మంత్రి వెంటనే జిల్లా కలెక్టర్ తో మాట్లాడి అధికారులను పంపి పరిస్థితిని సమీక్షించాలని కోరారు.మహర్షి మిల్లును సీజ్ చేయాలంటూ ఆదేశించారు. గూడూరు సీతారామాంజనేయ స్వామి ఆలయానికి చేరుకొని ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం విలేకరులతో మాట్లాడుతూ తమది ప్రజా, రైతు ప్రభుత్వం అని, రైతులకు అన్యాయం జరిగితే సహించేది లేదని తీవ్రస్వరంతో మిల్లర్లను హెచ్చరించారు. ఇప్పటికే



అనేకసార్లు స్థానిక ఎమ్మెల్యే బి ఎల్ ఆర్, జిల్లా స్థాయి అధికారులు సమావేశం నిర్వహించి మిల్లర్లను హెచ్చరించినప్పటికీ తీరు మార్చుకోవటం లేదని,ధాన్యం కొనుగోలులో అలసత్వం ప్రదర్శిస్తున్నారని, గిట్టుబాటు ధర కల్పించడం లేదని ఇది పద్ధతి కాదని అన్నారు. ప్రస్తుత వర్షాభావ పరిస్థితుల్లో ఎన్నో కష్టాలు పడి పంట పండించిన రైతుకు మద్దతు ధర చెల్లించకపోతే సహించేది లేదన్నారు.మిలర్లలను ప్రభుత్వం ఎన్నో రకాలుగా ఆదుకుంటుందని, సన్నబియ్యం ను ఇష్టారీతీగా ధరలు పెంచి అమ్ముకుంటున్నా చూసి చూడనట్లు వదిలేస్తున్నామని అన్నారు.మంత్రివర్గంలో సీనియర్ మంత్రిగా మిల్లర్లను హెచ్చరిస్తున్నానని,ఇప్పటికైనా మిల్లర్లు తమ తీరు మార్చుకోకపోతే మిల్లులను సీజ్ చేస్తామని, అవసరమైతే ప్రభుత్వమే మద్దతు చెల్లించి ధాన్యాన్ని కొనుగోలు చేస్తుందని తెలిపారు. కాసుల కక్కుర్తిలో జగన్ దగ్గర మోకరిల్లి కృష్ణ, గోదావరి జలాలను ఆంధ్రాకు తరలించి ప్రాజెక్టులు ఖాళీ చేసి దక్షిణ తెలంగాణను నాశనం చేసిన ఘనత కేసిఆర్ ప్రభుత్వానిదే అన్నారు. అందుకే ప్రజలు బి ఆర్ఎస్ కు తగిన గుణపాఠం చెప్పారని ఎద్దేవా చేశారు. అయినా కొందరు బిఆర్ఎస్ ఎమ్మెల్యేలు చౌకబారు వ్యాఖ్యలు చేస్తూ కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వాన్ని అభాశుపాలు చేసేందుకు కుటిల ప్రయత్నాలు చేస్తున్నారని అన్నారు. పంట నష్టం పై అధికారులతో అంచనా వేసి రైతులకు నష్టపరిహారం చెల్లిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి ( బిఎల్ఆర్ ), డిసిసి అధ్యక్షుడు కేతావత్ శంకర్ నాయక్, రాష్ట్ర నాయకుడు ధీరావత్ స్కైలాబ్ నాయక్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పొదిల శ్రీనివాస్, తమ్ముడబోయిన అర్జున్, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గాయం ఉపేందర్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు, బి ఎల్ ఆర్ బ్రదర్స్ పాల్గొన్నారు.

# పెయిడ్ న్యూస్ పరిశీలనకై మీడియా సర్టిఫికేషన్ మానిటరింగ్ కమిటీ ఏర్పాటు

**మీడియా ఛానళ్లలో ప్రసారమయ్యే రాజకీయ ప్రకటనలకు తప్పనిసరిగా ఎం సి ఎం సి ద్వారా ముందస్తు అనుమతి తీసుకోవాలి**

**జిల్లా రెవెన్యూ అధికారి డి. రాజ్యలక్ష్మి**

నల్లగొండ మార్చి 20(ప్రజాజ్యోతి): పార్లమెంట్ ఎన్నికలలో భాగంగా ప్రచురితమయ్యే రాజకీయ ప్రకటనల పరిశీలన, పెయిడ్ న్యూస్ పరిశీలన కై మీడియా సర్టిఫికేషన్ మానిటరింగ్ కమిటీని ఏర్పాటు చేయడం జరిగిందని జిల్లా రెవెన్యూ అధికారి డి.







రాజ్యలక్ష్మి తెలిపారు. పార్లమెంట్ ఎన్నికలలో భాగంగా జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సర్టిఫికేషన్ %ఛ% మానిటరింగ్ కమిటీ మరియు మీడియా సెంటర్ ను బుధవారం ఆమె జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ప్రారంభించారు. ఈ సందర్భంగా డిఆర్ఓ మాట్లాడుతూ మీడియా ఛానళ్లలో ప్రసారమయ్యే రాజకీయ ప్రకటనలకు తప్పనిసరిగా ఎం సి ఎం సి ద్వారా ముందస్తు అనుమతి తీసుకోవాలని తెలిపారు. అదే విధంగా ప్రింట్ మీడియాలో ప్రచురితమైన ప్రకటనలను అలాగే పెయిడ్ న్యూస్ పరిశీలించేందుకు ఎం సి ఎం సి పనిచేస్తుందని, దీంతో పాటు ఎన్నికలకు సంబంధించి సమాచారాన్ని మీడియా సెంటర్ ద్వారా ఎప్పటికప్పుడు మీడియా ప్రతినిధులకు తెలియజేయడం జరుగుతుందని వెల్లడించారు. ఎం సి ఎం సి మెంబర్ సెక్రటరీ, డి పి ఆర్ ఓ యు. వెంకటేశ్వర్లు, మీడియా రిలేషన్స్ నోడల్ అధికారి, జిల్లా పరిశ్రమల శాఖ మేనేజర్ కోటేశ్వరరావు, ఎంసీఎంసీ సభ్యులు, జిల్లా ఇన్ఫర్మేటిక్ అధికారి గణపతి రావు, సీనియర్ జర్నలిస్టు, ఎంసీఎంసీ సభ్యులు సేశాచార్యులు, గృహ నిర్మాణ శాఖ పిడి రాజకుమార్, ఎంసీఎంసీ సిబ్బంది, మీడియా ప్రతినిధులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరూ ఓటు హక్కు ఆయుధంగా వినియోగించుకోవాలి

**18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరు ఓటరుగా నమోదు చేసుకోవాలి**

**ఓటు హక్కు ఉన్న వారు ఓటరు జాబితాలో వారి పేర్లను పోలింగ్ కేంద్రాన్ని ముందే చూసుకోవాలి**

**తనిఖీలు క్షుణ్ణంగా చేయాలని, ఏలాంటి ఇబ్బందులు లేకుండా చూసుకోవాలి**

**జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి దాసరి హరిచందన**








నల్లగొండ మార్చి 20(ప్రజాజ్యోతి): ఓటు హక్కు ఉన్న ప్రతి ఒక్కరూ ఓటరు జాబితాలో వారి పేర్లను ముందే చూసుకోవాలని జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి దాసరి హరిచందన కోరారు. అదేవిధంగా పోలింగ్ కేంద్రం సైతం ఎక్క డుందో చూసుకోవాలన్నారు. 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరు ఓటరుగా నమోదు చేసుకోవాలని కోరారు. ప్రతి ఒక్కరూ ఓటు హక్కును తమ ఆయుధంగా ఉపయోగించుకోవాలని అన్నారు. బుధవారం ఆమె నాగార్జునసాగర్ అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలోని హాలియాలో ఏర్పాటు చేయనున్న పార్లమెంటు ఎన్నికల సామాగ్రి పంపిణీ కేంద్రం, రిసెప్షన్ కేంద్రాన్ని పరిశీలించారు. రిసెప్షన్ కేంద్రం మరియు పంపిణీ కేంద్రంలో సౌకర్యాలు, సీసీ కెమెరాల పనితీరు, విద్యుత్ సౌకర్యం, స్ట్రాంగ్ రూముల భద్రత వంటి వాటిని పరిశీలించి అక్కడున్న అధికా రులతో మౌలిక సదుపాయాలపై ఆరా తీశారు. ఈ సందర్భంగా మీడియా ప్రతి నిధులతో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరు ఓటరుగా నమోదు చేసుకోవాలని కోరారు. అలాగే ఓటు హక్కు ఉన్న వారు ఓట రు జాబితాలో వారి పేర్లను పోలింగ్ కేంద్రాన్ని ముందే చూసుకోవాలని అన్నారు. అంతకుముందు జిల్లా కలెక్టర్ పులిమామిడి వద్ద జాతీయ రహదారిపై ఏర్పాటు చేసిన ఎన్నికల స్టాటస్టిక్స్ సర్వేలెన్సు టీం (ఎస్ ఎస్ టి) చెక్ పోస్ట్ ను తనిఖీ చేసి రికార్డులను పరిశీలించి తనిఖీలు ఎలా నిర్వహిస్తున్నారని? ఎస్ఎస్‌టి, పోలీసు చెక్ పోస్ట్ సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. తనిఖీలు క్షుణ్ణంగా చేయాలని, ఏలాంటి ఇబ్బందులు లేకుండా చూసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. అనంతరం పెద్దవూర మండలం పోతూరు టోల్ ప్లాజా వద్ద ఏర్పాటుచేసిన ఎస్ఎస్‌టి చెక్ పోస్ట్‌ను ఆకస్మికంగా తనిఖీ చేయడమే కాకుండా, రికార్డులను పరిశీలించారు. రెవెన్యూ అదనపు కలెక్టర్ జె.శ్రీనివాస్, ఇతర అధికారులు ఉన్నారు.

# కోట్లు దండుకోవడం తప్ప... రైతు గోడు పట్టని కాంగ్రెస్ ప్రభుత్వం

**మాజీ మంత్రి జగదీశ్వర్ రెడ్డి**
**యాద్గార్ పల్లిలో ఎండిపోయిన పంట పొలాల పరిశీలన**





మిర్యాలగూడ, మార్చి 20, ( ప్రజా జ్యోతి ): కల్లబొల్లి మాటలతో ప్రభుత్వంలోకి వచ్చి కోట్లు దండుకోవటం తప్ప కరువుతో అల్లాడుతున్న రైతుల గోడు కాంగ్రెస్ నేతలకు పట్టడం లేదని బీఅర్ఎస్ మాజీ మంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే గుంతకండ్ల జగదీష్ రెడ్డి అన్నారు.బుధవారం మిర్యాలగూడ మండలం యాద్గార్ పల్లి గ్రామంలో నల్లబోయిన సైదులు, లింగయ్య ల ఎండిన వరి పంటలను పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..రాష్ట్రం లో వసూళ్ల ప్రభుత్వం కొనసాగుతుందని ఆరోపించారు.జిల్లా మంత్రులు కోట్ల రూపాయలు మిల్లర్ల నుంచి వసూలు చేస్తూ రైతులకు అన్యాయం చేస్తున్నారని విమర్శించారు.జిల్లాలో సుమారు 2 లక్షల ఎకరాలు నీరు అందక ఎండిపోయాయని అన్నారు.పంటలకు నష్టపరిహారం అందించి రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో వసూలు చేసి ఢిల్లీ పెద్దలకు కట్టబెడుతున్నారని ఆరోపించారు. ఎండిపోయిన పంటలపై ప్రభుత్వం తక్షణమే విచారణ చేయాలని డిమాండ్ చేశారు. పండించిన పంటలకు కనీసం గిట్టుబాటు ధర అందించలేకపోతుందని ఆవేదన వ్యక్తం చేశారు. పదేళ్ల లో బీఆర్ఎస్ ప్రభుత్వం సాగునీరందించి రైతులను ఆదుకుందని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ ఎం. సి కోటిరెడ్డి, మాజీ ఎమ్మెల్యే లు నల్లమోతు భాస్కర్ రావు ,కంచర్ల భూపాల్ రెడ్డి, తిప్పన విజయసింహారెడ్డి, చింత రెడ్డి శ్రీనివాస్ రెడ్డి,నామిరెడ్డి కరుణాకర్ రెడ్డి, కుందూరు వీర కోటిరెడ్డి, ఆంగోత్ హాథిరాం, చౌగాని బిక్షం, తదితరులు పాల్గొన్నారు.

## స్థానిక సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో విద్యార్థులకు ఆక్స్ఫర్డ్ ఇంగ్లీష్ అండ్ తెలుగు డిక్షనరీలు పంపిణీ



నడిగూడెం, మార్చి 20, ప్రజా జ్యోతి: తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయాల సంస్థ కార్యదర్శి అయిన శ్రీ కె సీతాలక్ష్మి ఆదేశానుసారం గురుకుల విద్యాలయాల సంస్థ పంపిణీ చేసిన డిక్షనరీలను ఈరోజు పాఠశాల ప్రిన్సిపాల్ అయిన శ్రీ సిహెచ్ ధన విజయలక్ష్మి చేతుల మీదుగా విద్యార్థులకు అందించడం జరిగింది. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ ధన విజయలక్ష్మి మాట్లాడుతూ డిక్షనరీలను ఉపయోగించు కొని విద్యార్థులు తమ యొక్క నైపుణ్యాలను మరియు ఇంగ్లీషులో పెంపొందించుకోవాలని విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ ఏ రేణుక, ఉపాధ్యాయులు ఏ వెంకటేశ్వర్లు, డి రవి కృష్ణ, లైబ్రేరియన్ సిహెచ్ నాగరాజు విద్యార్థులు పాల్గొన్నారు.

## ఓటు వినియోగంపై అవగాహన

**ఓటర్ ప్రతిజ్ఞ చేస్తున్న ఏపీవో, సీసీలు**




ఆలేరు, మార్చి 20, (ప్రజాజ్యోతి): రానున్న ఎన్నికలలో ప్రతి ఒక్కరు ఓటును సద్వినియోగం చేసుకునేందుకు వీలుగా వారికి అవగాహన కల్పించాలని ఎంపీడీవో సత్య ఆంజనేయ ప్రసాద్ అన్నారు. బుధవారం ఆలేరు పట్టణంలోని మండల సమైక్య భవనంలో ఏర్పాటుచేసిన ఓటు వినియోగంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్ని గ్రామాలలోని పాఠశాలల్లో అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ ఏర్పాటు గురించి, స్కూల్ యూనిఫామ్ కుట్టడంపై అవగాహన కల్పించారు. గ్రామాలలో ఓటర్లు తమ ఓటును సద్వినియోగం చేసుకున్నందుకు వీలుగా వారికి అవగాహన కల్పించాలని, ప్రతి ఒక్కరు ఓటును వేసేందుకు కృషి చేయాలని అన్నారు. ఈ సందర్భంగా వారితో ఓటరు ప్రతిజ్ఞ చేపించారు. ఈ కార్యక్రమంలో ఏపిఎం మీనా, ఏటీఎం ఐబి మల్లేశం, ఏపీవో శ్రీనిధి మేనేజర్ సంతోష్, సీసీలు సరస్వతి, శివకుమార్, ఎమ్మెస్ స్టాప్, సభ్యులు పాల్గొన్నారు.



## ప్రతి ఒక్కరికి ఆధ్యాత్మిక చింతన ఉండాలి

**మంత్రి కోమటిరెడ్డి**
**గూడూరు, వెంకటాద్రిపాలెం లలో నూతన దేవాలయాలలో విగ్రహ ప్రతిష్ట మహోత్సవానికి హాజరు, ప్రత్యేక పూజలు**

మిర్యాలగూడ, మార్చి 20, ( ప్రజా జ్యోతి ): ఆధ్యాత్మిక చింతన ప్రతి ఒక్కరూ కలిగి ఉండాలని రాష్ట్ర రోడ్లు, భవనాల శాఖమంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి అన్నారు. బుధవారం మిర్యాలగూడ మండలంలోని గూడూరు గ్రామంలో నూతనంగా నిర్మించిన శ్రీ సీతారామాంజనేయ స్వామి దేవాలయం, వెంకటాద్రిపాలెం లో నిర్మించిన శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి దేవాలయా లలో విగ్రహ, ధ్వజస్తంభ ప్రతిష్ట మహోత్సవానికి ముఖ్య అతిథిగా హాజరై పాల్గొన్నారు.ముందుగా గూడూరు చేరుకున్న ఆయన సీతారామాంజనేయ స్వామి దేవాలయంలో విగ్రహ ప్రతిష్ట అనంతరం తొలి దర్శనం చేసుకున్నారు. ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం వెంకటాద్రిపాలెంలోని వీరబ్రహ్మేంద్రస్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మనిషికి ఏ కష్టం వచ్చినా భగవంతుని ధ్యానిస్తామని, ప్రతి ఒక్కరు ఆధ్యాత్మిక చింతన కచ్చితంగా కలిగి ఉండాలని అన్నారు. ఆయా గ్రామాలలో గ్రామస్తులు సొంతంగా నిధులు కూడేసి దేవాలయాలను నిర్మించుకోవడం అభినందనీయమన్నారు. ఆ భగవంతుని కరుణాకటాక్ష వీక్షణాలతో రాష్ట్ర ప్రజలందరూ సుఖశాంతులతో ఉండాలని వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి ( బి ఎల్ ఆర్ ), డిసిసి అధ్యక్షుడు కేతావత్ శంకర్ నాయక్, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు ధీరావత్ స్కైలాబ్ నాయక్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పొదిల శ్రీనివాస్, తమ్మడ బోయిన అర్జున్, తలకొప్పుల సైదులు, కాంగ్రెస్ నాయకులు బిఎల్ఆర్ బ్రదర్స్ పాల్గొన్నారు.



## యువత స్వయం శక్తితో ఎదగాలి

**శ్రీరామ ఇంటర్ నెట్ మరియు జిరాక్స్ సెంటర్ ను ప్రారంభించిన**
**కొండ మల్లేపల్లి మండల ఎంపీపీ దూదిపాల రేఖా శ్రీధర్ రెడ్డి**

కొండ మల్లేపల్లి మార్చి 20 ప్రజా జ్యోతి: కొండమల్లేపల్లి పట్టణ కేంద్రంలో నూతనంగా ఏర్పాటు చేసిన శ్రీరామ ఇంటర్ నెట్ మరియు జిరాక్స్ సెంటర్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసి ప్రారంభించిన కొండమల్లేపల్లి మండల ఎంపీపీ దూదిపాల రేఖ శ్రీధర్ రెడ్డి.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యువకులు స్వయం శక్తితో ఎదగాలని తెలిపారు. యువత అన్ని రంగాలలో రాణించాలి అని, యువతకు ఉపాధి అవకాశాల కల్పనకు ప్రభుత్వం కృషి చేస్తుందని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి సలహాదారులు యుగేందర్ రెడ్డి, ఎంపిటిసి రాణి రాజు నాయక్, మాజీ ఎంపీటీసీ మాడ్గుల యాదగిరి ,మాజీ ఉప సర్పంచ్ గంధం సురేష్ , యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు మూడవత్ మంగ్య నాయక్, ఎండీ ఖదీర్,నేనావత్ శ్రీను, రామవత్ రమేశ్ తదితరులు పాల్గొన్నారు.

## భువనగిరి పార్లమెంట్ అభ్యర్థిగా బిఆర్ఎస్ పార్టీ నుండి

**జిట్టా బాలకృష్ణ రెడ్డి పేరును ప్రకటించాలి.**



భువనగిరి,మార్చ్ 20 (ప్రజాజ్యోతి): భువనగిరి పార్లమెంట్ స్థానం నుండి,తెలంగాణ ఉద్యమ నాయకులు,యువతకు ఆదర్శంగా,నిలిచి యువజన సంఘాల వ్యవస్థాపక, అధ్యక్షులు జిట్టా బాలకృష్ణ, రెడ్డికి బిఆర్ఎస్ పార్టీ నుండి, భువనగిరి,ఎంపీ టికెట్ ఇవ్వాలని బి ఆర్ ఎస్ అధినా యకత్వానికి, యాదాద్రి జిల్లా జిట్టా యువ సేన నాయకులు సేవర్తి మధు విన్నవించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,మలిదశ తెలంగాణ,ఉద్యమంలో మొదటి,నుండి తెలంగాణ కోసం తన ఆస్తులను అమ్ముకొని తెలంగాణ నినాదాలతో,హోరెత్తించి యావత్ తెలంగాణ రాష్ట్రానికే ఉద్యమాన్ని,ఉధృతం చేసిన తెలంగాణ ఉద్యమ నేతను, తెలంగాణ రాష్ట్ర సాధన కోసం, చేసిన సేవలు పోరాటాలను గుర్తించి,భువనగిరి,పార్లమెంట్ అభ్యర్థిగా అవకాశం కల్పిస్తే భువనగిరి పార్లమెంట్ నియోజక వర్గ ప్రజలు ఆయన మీద్ద ఉన్న,ప్రేమతో,సానుభూతితో విజయం అందించేందుకు తోడ్పడతారని, ప్రతి గ్రామంలో పేరు, పలికి పిలిచే నాయకులు,ఎంపీగా గెలిస్తే మన బాగోగుల కోసం కృషి చేస్తారని ప్రజలు జిట్టా బాలకృష్ణారెడ్డి వైపే మొగ్గుచూపి విజయం సాధించేందుకు తోడవుతారని అన్నారు.అలాగే పార్టీలక తీతంగా,ఆనాటి నుండి తెలంగాణ ఉద్యమాన్ని చూసినటువంటి వాళ్ళు చాలామంది,జిట్టా ను గెలిపించుకోవడానికి కృషి చేస్తారని భువనగిరి పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలో ప్రతి గ్రామంలో,ప్రతి ఒక్కరితో సంబందం ఉండటంతో పాటు తెలంగాణ ఉద్యమ సమయంలో,ప్రతి గ్రామంలో ప్రతి సమస్యలపై ఆయన చేసిన పోరాట స్ఫూర్తితో ఆయన గెలుపు కోసం నాంది అవుతుంది.కాబట్టి ప్రజల్లో ఆదరణ పొందిన నాయకున్ని భువనగిరి ఎంపీ గా అవకాశం ఇవ్వాలని అధిష్టానాన్ని కోరారు.జిట్టా కు టికెట్ కేటాయిస్తే గెలుపు కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని విజ్ఞప్తి చేసారు.

# దుర్గమ్మ దేవాలయం భూమి పూజలో పాల్గొన్న ప్రభుత్వవిప్

**భూమి పూజలో ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య**

**దేవాలయ నిర్మాణ కమిటీ సభ్యులతో ఎమ్మెల్యే ఐలయ్య**



ఆలేరు, మార్చి 20, (ప్రజాజ్యోతి): ఆలేరు ఆరో వార్డు బహదూర్ పేట లో దుర్గమ్మ ఆలయ నిర్మాణ పనుల భాగంగా బుధవారం జరిగిన భూమి పూజ కార్యక్రమంలో ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా గుడి నిర్మాణం కోసం నిర్వహించిన పూజా కార్యక్రమానికి విచ్చేసిన ఎమ్మెల్యేకు గ్రామ ప్రజలు స్వాగతం పనికి పూజా కార్యక్రమం అనంతరం ఆయనను ఘనంగా సన్మానించారు.

# ఎంగేజ్మెంట్ కార్యక్రమంలో పాల్గొన్న కొండమల్లేపల్లి మండల ఎంపీపీ దూదిపాల రేఖ శ్రీధర్ రెడ్డి



కొండ మల్లేపల్లి మార్చి 20 (ప్రజాజ్యోతి): కొండ మల్లేపల్లి మండలం కొత్తబావి గ్రామానికి జబ్బు వెంకటయ్య కుమార్తె ఎంగేజ్మెంట్ కార్యక్రమంలో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించిన కొండమల్లేపల్లి మండల ఎంపీపీ దూదిపాల రేఖా శ్రీధర్ రెడ్డి.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు వేమన్ రెడ్డి, వైస్ ఎంపీపీ కాసర్ల వెంకటేశ్వర్లు, ఎంపీటీసీ రాణి రాజు నాయక్ ,యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు మూడవత్ మంగ్య నాయక్, మాజీ ఎంపీటీసీ మాడుగుల యాదగిరి, ఎరుకొండ రాము , పిల్లి కృష్ణ యాదవ్, శేఖర్ ,గిరి ,వెంకటయ్య ,యాదయ్య , బుచ్చయ్య , తోటపల్లి కిరణ్ , రమేశ్ నాయక్ ,సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# శంభు లింగేశ్వర స్వామి దేవస్థానంలో పుట్టినరోజు వేడుకలు

నార్కట్ పల్లి మార్చి 20( ప్రజా జ్యోతి) నల్గొండ జిల్లా నార్కట్ పల్లి మండలం చిన్న నారాయణపురం గ్రామంలో స్వయంభుగా వెలసిన శ్రీ శంభు లింగేశ్వర స్వామి దేవస్థానంలో స్వామివారి పాద సేవకులు భై రోజు సైదాచారి వీణ దంపతుల ప్రథమ కుమారుడు జగదీశ్వర చారి జన్మదిన వేడుకలను స్వామి వారి పాదాల వద్ద జరుపుకొని, ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. తథానంతరం వారిని శాలువాలతో సత్కరించి దేవస్థాన కమిటీ సభ్యులు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు శిగ విష్ణు గౌడ్, వేముల సత్తయ్య, కుందూరు మోహన్ రెడ్డి, ఆలయ అర్చకులు అందొజు నరసింహ చార్యులు తదితరులు పాల్గొన్నారు.



# ఎన్నికల సామాగ్రి పంపిణీ, రిసెప్షన్ కేంద్రాలను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ దాసరి హరిచందన

నల్లగొండ మార్చి 20(ప్రజాజ్యోతి): పార్లమెంటు ఎన్నికల సందర్భంగా ఏర్పాటు చేయనున్న ఎన్నికల సామాగ్రి పంపిణీ మరియు రిసెప్షన్ కేంద్రాలను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ దాసరి హరిచందన దేవరకొండ ప్రభుత్వ జూనియర్ కళాశాల లో ఏర్పాటు చేయనున్న డిఆర్సి మరియు రిసెప్షన్ కేంద్రాన్ని బుధవారం ఆమె తనిఖీ చేశారు. ఈ కేంద్రంలో స్ట్రాంగ్ రూమ్ భద్రత, వాహనాల పార్కింగ్ సామర్థ్యం, తదితర వివరాలను జిల్లా కలెక్టర్ అధికారుల ద్వారా అడిగి తెలుసుకున్నారు. అంతేకాక కొండ భీమనపల్లి పరిధిలో ఉన్న అవుట్ డోర్ స్టేడియాన్ని సైతం ఆమె పరిశీలించారు. డిండి రోడ్ లో ఉన్న గిరిజన మహిళ డిగ్రీ కళాశాల హాస్టల్ క్యాంపస్ ను ఆకస్మికంగా తనిఖీ చేయడమే కాక, హాస్టల్ లో సౌకర్యాలు, లైబ్రరీ ,వంటశాల తదితర వాటిని తనిఖీ




చేశారు. హాస్టల్ క్యాంపస్ ను పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఈ సందర్భంగా ఆమె సూచించారు. జిల్లా కలెక్టర్ వెంట రెవెన్యూ అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్, దేవరకొండ ఆర్డిఓ శ్రీరాములు, తహసిల్దార్ సంతోష్ కిరణ్, మున్సిపల్ కమిషనర్ భాస్కర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.




# కారు బీభత్సం.. అదుపుతప్పి ఇంట్లోకి దూసుకెళ్లిన కారు

మర్రిగూడెం,మార్చి,20(ప్రజా జ్యోతి):నల్లగొండ జిల్లా మర్రిగూడ మండలంలో కారు బీభత్సం సృష్టించింది.. బుధవారం మండలంలోని బట్లపల్లి గ్రామంలో అదుపుతప్పిన కారు ఓ ఇంట్లోకి దూసుకెళ్లింది. ఈ ప్రమాదంలో ఒకరికి తీవ్ర గాయాలయ్యాయి. పోలీసులు స్థానికులు, తెలిపిన వివరాల ప్రకారం.. మర్రిగూడ మండల కేంద్రానికి చెందిన లపంగి యాదయ్య తనయుడు మర్రిగూడ నుంచి నాంపల్లికి వస్తున్న మార్గమధ్యంలో బట్లపల్లిలోని మాధగోని వెంకటయ్య గౌడ్ ఇంట్లోకి అతివేగంతో కారు దూసుకెళ్లినట్లు తెలిపారు. ఆ సంఘటన సమయంలో వెంకటేష్ గౌడ్ ఇంట్లో ఎవరు లేకపోవడం అదృష్టంగా భావించవచ్చు. ఈ సంఘటనలో రెండు బైకులను, విద్యుత్ స్తంభం ఢీకొన్నట్లు తెలిపారు. ఎవరికి ఎలాంటి ప్రాణం నష్టం సంభవించలేదని అన్నారు. స్థానిక పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

# ఎన్నికలను పకడ్బందీగా నిర్వహించాలి

**జిల్లా అదనపు కలెక్టర్ శ్రీనివాస్**

నిడమనూరు, మార్చి 20, (ప్రజాజ్యోతి): రానున్న పార్ల మెంట్ ఎన్నికలను అధికారులంతా పకడ్బందీగా నిర్వహిం చాలని జిల్లా అదనపు కలెక్టర్, 87-నాగార్జునసాగర్ నియో జకవర్గ ఎన్నికల రిటర్నింగ్ అధికారి జే.శ్రీనివాస్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని తహశీల్దార్ కార్యాలయంలో ఎన్నికల నిర్వహణపై అన్ని రాజకీయ పార్టీల నాయకులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అయన మట్లాడుతూ నియోజకవర్గంలో సమస్యాత్మక పోలింగ్ కేం ద్రాలను గుర్తించి కట్టుదిట్టమైన భద్రతా చర్యలు తీసుకో వాలని పోలీస్ యంత్రాంగాన్ని ఆదేశించారు. ఓటు హక్కు వినియోగంపై విస్తృత ప్రచారం చేసి అవగాహన కల్పించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్లు కృష్ణయ్య, ఉన్నం చిన్నవీరయ్య, పిసిసి డెలికేట్ మెంబర్ ముంగిశివ మారయ్య,సత్యపాల్,కున్ రెడ్డి నాగిరెడ్డి,మందా తిరుపతయ్య, ఎన్నికల సిబ్బంది రషీద్, రాజిరెడ్డి, సందీప్ , తదితరులు ,పాల్గొన్నారు



# కెయన్‌యమ్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల అభివృద్ధి కోసం పిఎం ఉష నిధులు ఐదు కోట్లు మంజూరు



మిర్యాలగూడ, మార్చి 20, ( ప్రజాజ్యోతి ): ఎంతోకాలంగా అభివృద్ధి కోసం ఎదురుచూస్తున్న మిర్యాలగూడ పట్టణం లోని కె యన్ యమ్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు పి.ఎం. ఉష పథకం ద్వారా ఐదు కోట్లు మంజూరైనట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ బండి బిక్షమయ్య బుధవారం తెలిపారు. ఈ నిధులతో నూతన భవన గదుల నిర్మాణం,లైబ్రరీ , సెమినార్ హాల్,ప్రిన్సిపాల్ చాంబర్ ,గేమ్స్ అండ్ స్పోర్ట్స్ , యన్ సి సి, యన్ యస్ యస్ గదులు, మెయిన్ రోడ్డు నుండి కళాశాల వరకు రోడ్డు వేయడం , వాష్ రూమ్స్, ప్రస్తుతం ఉన్న బిల్డింగ్ మరమ్మత్తులు తదితర అభివృద్ధి పనుల కోసం ఈ నిధులు మంజూరు చేయడం జరిగిందని తెలియజేశారు.

పిఎం ఉష నిధులు సాధించడంలో సహకరించిన కమిషనర్ ఆఫ్ కాలేజియేట్ ఎడ్యుకేషన్ ప్రిన్సిపల్ సెక్రటరీ బి.వెంకటేశం,పిఎం ఉష ప్రాజెక్ట్ ఆఫీసర్ సౌందర్య జోసెఫ్,జాయింట్ డైరెక్టర్ ప్రొఫెసర్ డా.డి యస్ ఆర్ రాజేందర్ సింగ్,రీజినల్ జాయింట్ డైరెక్టర్ డా.జి.యాదగిరి, అకాడమిక్ గైడెన్స్ ఆఫీసర్ బాల భాస్కర్, పిఎం ఉష ప్రాజెక్ట్ టీమ్ అందరికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ బిక్షమయ్య, నోడల్ ఆఫీసర్ ఇ.రామ్ రెడ్డి లను కళాశాల బోధన ,బోధనేతర సిబ్బంది , విద్యార్థిని, విద్యార్థులు,పూర్వ విద్యార్థులు అభినందించారు.

# భువనగిరి పార్లమెంట్ బిజేపీ అభ్యర్థిగా గెలిపించండి అభివృద్ధి చేస్తా

**బూర నర్సయ్య గౌడ్**



తిరుమలగిరి మార్చి 20 (ప్రజా జ్యోతి): రాబోయే పార్లమెంటు ఎన్నికల్లో బిజెపి అభ్యర్థి గా బరిలో ఉన్న తనను గెలిపించాలని మాజీ ఎంపీ బూర నర్సయ్య గౌడ్ కోరారు. బుధవారం తిరుమలగిరి మండల కేంద్రంలో వివిధ కుల సంఘాలతో సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ రాష్ట్రాలు అభివృద్ధి చెందాలంటే బిజెపి ప్రభుత్వాన్ని ఎన్నుకోవాలని ఆయన కోరారు. లోక్ సభ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీని గెలిపిస్తే ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటారనితెలిపారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ను అధికారంలోకి తీసుకొస్తే ప్రజలకు కష్టాలు వచ్చాయని చాలా చోట్ల పొలాలు ఎండిపోయి రైతులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. గతంలో తాను భువనగిరి పార్లమెంటు ఎంపీగా భువనగిరి పార్లమెంటు నియోజకవర్గంలో ఎన్నో అభివృద్ధి పనులు చేశానని మరోసారి అవకాశం ఇస్తే అభివృద్ధి చేసి చూపిస్తానని తెలిపారు. బీబీనగర్ లో ఎయిమ్స్ మోడీ తో మాట్లాడి ఏర్పాటు చేశానని తెలంగాణ ఉద్యమంలో ముందు వరుసలో పాల్గొన్ననాని చెప్పారు. ఇసుక మాఫియాను ఎదిరించి బిఆర్ఎస్ పార్టీ నుండి బయటకు వచ్చానని తెలిపారు. తుంగతుర్తి మల్లంపల్లి జాతీయ రహదారి తానే అభివృద్ధి చేశానని తెలిపారు. మరోసారి అవకాశం ఇచ్చి గెలిపిస్తే ట్రిబుల్ ఆర్, ఎం ఎం టి సి ఏర్పాటు చేపిస్తామని తెలిపారు. గతంలో సొంత ఖర్చులతో ఎల్ఐసి చేసి చనిపోయిన వారికి చేయూత అందించానని భువనగిరి పార్లమెంటు పరిధిలో అనేక అభివృద్ధి పనులు చేంజ్ చూపించానని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా అధ్యక్షులు బొబ్బ భాగ్యరెడ్డి, తుంగతుర్తి నియోజకవర్గ ఇన్చార్జి కడియం రామచంద్రయ్య, రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ దీన్ దయాల్, మేడబోయిన యాదగిరి, కూరాకుల వెంకన్న, మూల వెంకటరెడ్డి, బంగారు స్వామి, బిజెపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలతో ఉంటాం.. ప్రజల కోసం పనిచేస్తాం

**మళ్లీ అధికారంలోకి వస్తాం**
**నాడు నాణ్యమైన 24 గంటల ఉచిత కరెంట్ ఇచ్చాం**
**నీళ్లు లేక పొలాలు ఎండుతుంటే పట్టించుకోని ప్రభుత్వం**
**పార్లమెంట్ ఎన్నికల్లో సమిష్టిగా పని చేసి పార్టీ అభ్యర్థిని గెలిపించాలి**
**మాజీ మంత్రి గుంతకండ్ల జగదీశ్వర్ రెడ్డి**



హుజూర్ నగర్, మార్చి 20 (ప్రజా జ్యోతి): ప్రజలతో ఉంటాం.. ప్రజల కోసమే పని చేస్తాం వారి మద్దతుతో మళ్ళీ అధికారంలోకి వస్తాం అని మాజీ మంత్రి గుంతకండ్ల జగదీశ్వర్ రెడ్డి అన్నారు. బుధవారం హుజూర్ నగర్ పట్టణంలోని శ్రీ లక్ష్మీ ఫంక్షన్ హాల్లో జరిగిన నియోజకవర్గ విస్తృతస్థాయి బీఆర్ఎస్ పార్టీ సమావేశంలో ఆయన మాట్లాడుతూ బీఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉన్న సమయంలో రైతులకు 24 గంటల ఉచిత నాణ్యమైన కరెంటు అందించామన్నారు. నేడు రాష్ట్రంలో కరెంటు సమస్యలు ఎలా ఉన్నాయో రైతులు, ప్రజలు గమనించాలి అన్నారు. ఎడమ కాలువ ప్రాంతంలో నల్లగొండ జిల్లాలో రైతులు పొలాలు ఎండి ఆందోళన చెందుతుంటే ఇతర ప్రాంతాలకు సాగర్ నీళ్లు అందిస్తున్నారన్నారు. . నేడు రాష్ట్రంలో ఉన్న కరువు కన్నా పాలకులు సృష్టిస్తున్న కృత్రిమ కరువు ఎక్కువగా ఉందన్నారు. కాళేశ్వరం మూడు పిల్లర్లు కుంగితే భూతద్దంలో చూపిన కాంగ్రెస్ ప్రభుత్వం, రైతులకు నీళ్లు ఇవ్వలేని చేతకాని ప్రభుత్వంగా ఎద్దేవా చేశారు. పంటలు ఎక్కువగా పండితే రైతులకు బోనస్ ఇవ్వాల్సి వస్తుందని ప్రభుత్వం ఆలోచిస్తుందని విమర్శించారు. 35 వేల కోట్ల ఆదాయం ఉన్న రైతుబంధు, రుణమాఫీ ఇంతవరకు ఎందుకు ఇవ్వలేదని రైతులకు సమాధానం చెప్పాలన్నారు. టిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో రైతుబంధు నిలిపివేయాలని ఎన్నికల సమయంలో ఫిర్యాదు చేసి కోరిన నేతలు నేటి కాంగ్రెస్ పాలకులు అన్నారు. రైతులు, ఆటోడ్రైవర్లు ఇలా అనేక వర్గాల ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారన్నారు. గ్రామాల్లో ప్రభుత్వ వ్యతిరేకత మొదలైంది ప్రజలు మళ్లీ కెసిఆర్ పాలన కావాలని కోరుకుంటున్నారని అన్నారు. నాయకులు, కార్యకర్తలు సమిష్టిగా పనిచేసి పార్టీ అభ్యర్థికి గెలుపు కృషి చేయాలన్నారు. నియోజకవర్గంకు త్వరలో అందరూ ముఖ్య నాయకులతో సమావేశం నిర్వహించి పార్టీ ఇన్చార్జిని నియమించడం జరుగుతుందన్నారు. జిల్లా పార్టీ అధ్యక్షులు ఎంపీ బడుగుల లింగయ్య యాదవ్ మాట్లాడుతూ ఒకరిద్దరు నాయకులు పార్టీ వీడినంతమాత్రాన నాయకులు, కార్యకర్తలు అధైర్య పడవద్దని జిల్లా, రాష్ట్ర నాయకత్వం ప్రతి ఒక్కరిని గుండెల్లో పెట్టుకుని చూసుకుంటామన్నారు. నియోజకవర్గ ప్రజల చైతన్యం ఓట్ల రూపంలో రాబోయే ఎంపీ ఎన్నికల్లో చూపించాలన్నారు. సమర్థుడైన నేతని హుజూర్నగర్ పార్టీ ఇన్చార్జిగా నియమించేలా చర్యలు తీసుకుంటామన్నారు. ఈ సందర్భంగా ముందుగా మాట్లాడిన పలు మండల పార్టీల నాయకులు నియోజకవర్గ ఇన్చార్జి నియమించాలని, కార్యకర్తలకు రక్షణగా ఉండాలని కోరడం జరిగింది. ఈ సమావేశంలో ఎమ్మెల్సీ కోటిరెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు కంచర్ల భూపాల్ రెడ్డి, తిప్పన విజయసింహారెడ్డి, జెడ్పిటిసిలు కొప్పుల సైదిరెడ్డి, జగన్ నాయక్, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ జక్కుల నాగేశ్వరరావు, నేరేడుచర్ల, పాలకీడు, గరిడేపల్లి, మఠంపల్లి, మేళ్లచెరువు పార్టీల అధ్యక్షులు అరి బండి సురేష్, అంజిరెడ్డి, కృష్ణ నాయక్, ఇరుగు పిచ్చయ్య, బసవయ్య, నాయకులు అప్పి రెడ్డి, చిన్నబోయిన సైదులు, కడియం వెంకట్ రెడ్డి, నర్సింగ్ వెంకటేశ్వర్లు, దొడ్డ నరసింహారావు, వేములూరి రంగాచారి, బెల్లంకొండ అమర్, పెద్ద సంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రజలు మోడీ పాలనను కోరుకుంటున్నారు

**దూడల బిక్షం గౌడ్**



చౌటుప్పల్, మార్చి 20 ( ప్రజా జ్యోతి ) నరేంద్ర మోడీ విధానాలకు ఆకర్షితులై వివిధ పార్టీల నాయకులు బిజెపి లో చేరుతున్నారని మునుగోడు అసెంబ్లీ కన్వీనర్ దూడల బిక్షం గౌడ్ అన్నారు. బుధవారం పంతంగి గ్రామనికి చెందిన పలువురు బిఆరెస్ నాయకులను దూడల బిక్షం గౌడ్ బిజెపి పార్టీలోకి ఆహ్వానించారు.ఈ కార్యక్రమం లో బిజెపి చౌటుప్పల్ మండల అధ్యక్షుడు చినుకని మల్లేష్ యాదవ్,గుజ్జుల సురేందర్ రెడ్డి,పాలకుర్ల జంగయ్య గౌడ్,కౌన్సిలర్ పోలోజు శ్రీధర్ బాబు,బత్తుల జంగయ్య గౌడ్, కైరం కొండ అశోక్,శ్యామల మహేష్,పల్చం కిషోర్,నల్ల సాయి,నందగిరి శివ,ఆనగంటి నరేష్, శ్యామల నరసింహ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు షూ, సాక్సులు పంపిణీ



నాంపల్లి,మార్చి,20(ప్రజా జ్యోతి):నాంపల్లి పట్టణ కేంద్రానికి చెందిన గాదేపాక సైదులు ఇటీవల విడుదల చేసిన గురుకుల ఫలితాల్లో టీజీటీ లో ఎంపికైన సందర్భంగా తన కూతురు విద్యనభ్యసించే స్థానిక మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో బుధవారం తన కూతురు నైనిక చేతుల మీదుగా తోటి విద్యార్థులకు ఉచితంగా షూ ,సాక్స్ లు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు పి స్వరూప, ఉపాధ్యాయులు కే కృష్ణ, విద్యార్థులు ,స్థానికులు తదితరులు పాల్గొన్నారు.

## అక్రమంగా తరలిస్తున్న పిడిఎస్ బియ్యం పట్టివేత




నాంపల్లి,మార్చి,20(ప్రజా జ్యోతి):అక్రమంగా తరలిస్తున్న పిడిఎస్ బియ్యాన్ని నాంపల్లి మండలం పసునూర్ శివారులో అక్రమంగా తరలిస్తున్నట్లు విశ్వాసనీయ సమాచార మేరకు పిడిఎస్ బియ్యం నాంపల్లి ఎస్సై బి లచ్చిరెడ్డి, సిబ్బందితో యుక్తంగా కలిసి టీఎస్-07-యూకే-3890 నెంబర్ గల అశోక్ లేలాండ్ ఆటోను ఆపి తనిఖీ చేయగా, అక్రమంగా బియ్యం తరలిస్తున్నట్లు గుర్తించి బియ్యం పట్టుకున్నామని నాంపల్లి ఎస్సై ఒక ప్రకటనలో తెలిపారు. ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా ప్రభుత్వ అందజేసే సుమారు 25 క్వింటాళ్ల బియ్యాన్ని అక్రమంగా సేకరించి మహేశ్వరంలో గల రైస్ మిల్లుకు తరలిస్తున్న బొడ్డుపల్లి స్వామి నాంపల్లి, జనిగల మహేష్ ఏకవాయిపల్లి, కడ్తాల్ మండలం ,మహేశ్వరం శివ పై కేసు నమోదు చేసి బియ్యాన్ని స్వాధీన పరుచుకొని దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు.

## దేవరకొండలో కేంద్ర బలగాల కవాతు

**శాంతియుత వాతావరణలో ఎన్నికల నిర్వహణ...**
**డీఎస్పీ గిరిబాబు**

దేవరకొండ మార్చి 20 (ప్రజా జ్యోతి) దేవరకొండ పట్టణంలో బుధవారం కేంద్ర బలగాల కవాతును డిఎస్పి గిరిబాబు ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. పార్లమెంటు ఎన్నికల నేపథ్యంలో భాగంగా ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. ఎన్నికల టైంలో ప్రజలు ఎటువంటి భయాందోళనకు గురికాకుండా తమ ఓటు హక్కును నిజాయితీగా ఎటువంటి అభద్రతకు లోను గాకుండా ఓటు హక్కును వినియోగించుకోవాలని సూచించారు.శాంతి,భద్రత పరిరక్షణ కొరకు ఈ కవాతులు నిర్వహించామని డిఎస్పీ గిరిబాబు వివరించారు ఈ కార్యక్రమంలో సిఐ నరసింహులు,ఎస్సై సతీష్ పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు..



## అమీన్ మెమన్ ఆధ్వర్యంలో ఇఫ్తార్ విందు

**హాజరైన ప్రముఖులు**



భువనగిరి,మార్చ్ 20 ప్రజాజ్యోతి: భువనగిరి పట్టణ మైనారిటీ నాయకులు అమీన్ మెమన్ ఆధ్వర్యంలో వారి నివాసం లో ముస్లిం మైనారిటీ లకు ఇఫ్తార్ విందును ఏర్పాటు చేయడం జరిగింది.ఇఫ్తార్ విందులో పట్టణ ప్రముఖులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అమీన్ మెమన్ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం,లాగా ఈ సారి కూడ పవిత్ర రంజాన్,మాసం ఉపవాస దీక్షల సందర్బంగా ఇఫ్తార్ విందును ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. అలాగే ప్రత్యేక ప్రార్ధనల అనంతరం అన్నదాన కార్యక్రమం,నిర్వహించడం జరిగిందని అలాగే భువనగిరి పట్టణ ప్రజలపై,అల్లాహ్ దీవెనలు ఉండాలని కోరుకోవడం జరిగిందని అన్నారు.ఈ కార్యక్రమం లో ఎం ఏ,రహీం అడ్వకేట్.షేఖ్ మీరా.సజ్జాద్ ఈసాక్. ఆసిఫ్, సుజాద్దీన్.వక్ఫ్ ప్రొటెక్షన్ కమెటి యాదాద్రి జిల్లా అధ్యక్షులు ఎండీ ఇంతియాజ్ అహ్మద్, ఉపాధ్యక్షులు ఇస్తియాక్ అహ్మద్,ఇబ్రహీం బియాబాని, షోఎబుర్రహేమాన్,తౌఫీక్, తదితరులు పాల్గొన్నారు.



## అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ ఎన్నిక

చౌటుప్పల్ మార్చి 20 ( ప్రజా జ్యోతి) చౌటుప్పల్ మండలం లోని దేవలమ్మ నాగారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయుడు గురువ రావు అధ్యక్షతన బుధవారం అమ్మ ఆదర్శ పాఠశాల ఎన్నిక నిర్వహించారు. అమ్మ ఆదర్శ పాఠశాల అధ్యక్షురాలుగా కొండ ధనలక్ష్మి, సభ్యురాలుగా శిరీష, యమునబాయి, అర్చన, లావణ్య, అనిత, పరమేశ్వరి, విజయలక్ష్మి, జాహ్నవి, సంధ్య, నిఖిత, పద్మ,కావ్యలను ఎన్నుకున్నారు. ఈ ప్రధానోపాధ్యాయుడు గురువ రావు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పాఠశాలలను బలోపేతం చేసేందుకు పాఠశాలల నిర్వహణ మహిళకు ఇస్తున్నారని తెలిపారు.ప్రభుత్వ పాఠశాలలో మౌలిక వసతుల కల్పన, విద్యార్థుల సంఖ్యను పెంచుట,హాజరు శాతమును పెంచుట,టాయిలెట్ల ఏర్పాటు మొదలగు మౌలిక వసతుల ఏర్పాటు కొరకై అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీలను ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు.ఈ కార్యక్రమం లో ఉపధ్యాయులు, మహిళ సంఘాల సభ్యురాలు పాల్గొన్నారు.



## పెద్ద బకాయిల వసూల్‌కు స్వయంగా రంగంలోకి దిగిన మున్సిపల్ కమీషనర్

**31లోపు పన్ను చెల్లించాలంటూ తాఖీదులు అందజేత**

మిర్యాలగూడ,మార్చి 20 (ప్రజాజ్యోతి ):మిర్యాలగూడ మునిసిపల్ పరిధిలో ఆస్తిపన్ను భారీ బకాయిల వసూలుకు మునిసిపల్ కమీషనర్ ఎండి.యూసుఫ్ ప్రత్యక్షంగా రంగంలో దిగారు. బుధవారం పట్టణంలో పెద్దమొత్తం లో బకాయిలున్న, వారి సంస్థలు, ప్రభుత్వ కార్యాలయాలకు వెళ్లి బకాయిలు చెల్లించాలని, మార్చి 31వరకు ఉన్న



ఆస్తిపన్నుపై వడ్డీ రాయితీ పొందాలని కోరారు. పట్టణంలోని తహసీల్దార్ కార్యాలయం, మండల పరిషత్ కార్యాలయం, ఈదులగూడ పెట్రోల్ బంకు, రామచంద్రగూడ లోని మినా ఇంజనీరింగ్ కళాశాలకు వెళ్లి బకాయిలు చెల్లించాలని నోటీసులు అందజేశారు. యాజమాన్యం ఒకటి, రెండు రోజుల్లో చెల్లిస్తామని గడువు కోరడంతో,చెల్లించకుంటే జప్తు చేస్తామని హెచ్చరించి నట్లు కమీషనర్ తెలిపారు.

## ఇండ్ల స్థలాలు కబ్జాకు గురికాకుండా చూడాలని తహసిల్దార్‌కి వినతి పత్రం



మోతె మార్చి 20( ప్రజా జ్యోతి ): బుధవారం మండల కేంద్రంలోని డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల స్థలాలను కబ్జాకు గురి కాకుండా చూడాలని కోరుతూ తహశీల్దార్ సంగ మిత్ర కు వినతి పత్రం అందజేశారు. అనంతరం డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల నివాసులు మాట్లాడుతూ.... 1997 -1998 సంవత్సరం లో అప్పటి రాష్ట్ర ప్రభుత్వం నిరుపేదలకు



ఇంటి స్థలం లేని వారిని గుర్తించి స్థలం ఇవ్వడంతో సుమారు ఇరవై సంవత్సరాలు గడిసిన ఏ ఒక్కరు ఇంటి నిర్మాణం చేయక పోవడంతో ఖాళీగా ఉన్న స్థలాన్ని ప్రభుత్వం వెనకకు తీసుకొని తిరిగి డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల నిర్మించి పేదలకు అప్పగించిన ఇండ్ల ప్రక్కన ఖాళీ స్థలాలను కబ్జా చేస్తున్న వారి పై చర్యలు తీసుకోవాలని తహసీల్దార్ ను కోరినట్లు తెలిపారు.


**స్పందించిన తహశీల్దార్ సంగ మిత్ర**

మండల కేంద్రం లోని డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల వద్ద కాళిగా ఉన్న స్థలం లో గాని క్రీడా ప్రాంగణం లో ఏ ఒక్కరు కబ్జా చేసిన వారి పై చర్యలు తీసుకోవాలని రెవిన్యూ సిబ్బందిని ఆదేశించారు. అర్ఐలు మన్సూర్ అలీ,అజయ్, సర్వేర్ భాస్కర్ సిబ్బందితో కలిసి డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల స్థలాలు పరిశీలించి మాట్లాడుతూ.... అనుమతి లేని కట్టడాలు ఎవరు కట్టిన ఖాళీ స్థలాలను కబ్జా చేసిన పోలీసు కేసు నమోదు చేయడం జరుగుతుందని బాటల కు అడ్డంగా ఇనుప కంచెలు వేసిన వారి పై చర్యలు తప్పవని హెచ్చరించారు.పనులు చేసే తాపీ మేస్త్రి లను, జెసిపిలు గాని,డోజర్ లు గాని,అనుమతులు లేని పనులు చేసే ఏ యంత్రాన్ని కూడా వదిలి పెట్టమని తెలియ జేశారు.ఈ కార్యక్రమం లో గ్రామ పంచాయితీ కార్యదర్శి కె కల్పన,డబుల్ బెడ్ రూమ్ నివాసులు తదితరులు పాల్గొన్నారు.

# రేవంతన్నా...వస్తున్నా



**విజయగర్వంతో వీరాభిమాని**
**సీఎంగా చూసేందుకు%ష్ట్ర% మళ్లీ**
**కదిలిన పాదయాత్రకుడు.**
**మొక్కు తీర్చుకొని కాలినడకన ప్రజా భవన్ కు వెళ్లిన దురుసోజు. సతీష్**
**గతంలో మోకాళ్లపై నడక,**
**పాదయాత్రతో గుర్తింపు.**
**ప్రజాపాలన కు దైవానుగ్రహం**
**కలగాలని తపన**
**కాంగ్రెస్ పార్టీ వీరాభిమానిగా కల**
**సాకారమైందని ఆనందం**
**ఆకుల.బుచ్చిబాబు, పటేల్ రమేష్ రెడ్డికి**
**ప్రత్యేక కృతజ్ఞతలు**
**అభిమాన నేతల విజయ పరంపర కోసం**
**కృషి చేస్తానని వెల్లడి**



నాగారం మార్చి 20 ప్రజా జ్యోతి. కాంగ్రెస్ పార్టీ పట్ల ప్రేమ , నాయకుల మీద అభిమానం.... ఆ యువకుడిని కిలోమీటర్ల మేర కాలి నడకకు ప్రేరేపించింది. గుండెల నిండా నింపుకున్న జై కాంగ్రెస్ నినాదం..... నరనరాల్లో ఉరకలెత్తిన పార్టీ జెండా పౌరుషం..... కొండలు , గుట్టల మీదకు మోకాళ్ల తో నడిచి మొక్కులు చెల్లించేలా చేసింది. రాజకీయ నేపథ్యం లేని నిరుపేద కుటుంబంలో పుట్టి.....కాంగ్రెస్ పార్టీ నే తన జీవితంగా భావించి పట్టువదలని శ్రామికుడై అలుపెరుగని కార్యకర్త గా శ్రేణుల్లో నిరంతరం ఉత్సాహం నింపిన వైనం అసెంబ్లీ ఎన్నికల్లో హై లెట్ గా నిలిచింది. అతడి పేరు దురుసోజు.సతీష్ . సూర్యాపేట జిల్లా, నాగారం మండలంలోని వర్ధమానుకోట గ్రామానికి చెందిన విశ్వబ్రాహ్మణ యువకుడు. పేదరికం కారణంగా పదో తరగతి తర్వాత చదువుకునే స్థోమత లేక కూలీగా మారి కుటుంబ బాధ్యత చేపట్టాడు. వ్యవసాయ పనుల నుంచి వలస కార్మికుడిగా హైద్రాబాద్ నగరానికి చేరుకున్నాడు.చిన్న నాటి నుంచే జిల్లా కాంగ్రెస్ నాయకుల మీద ఇష్టంతో పార్టీ మీద అభిమానం పెంచుకున్నాడు. నాటి ప్రధాని ఇందిరమ్మ కుటుంబ త్యాగాలు.....దేశం కోసం, పేదల కోసం చేసిన సేవలు తెలుసుకొని స్ఫూర్తిని పొందాడు. కాంగ్రెస్ పార్టీనే సొంత ఇంటిలా భావించాడు. ఓ వైపు కుటుంబ పోషణ కోసం శ్రమిస్తూనే..... మరో వైపు పార్టీ కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొనేవాడు. ఈ క్రమంలో జీవనోపాధితో పాటు పార్టీ ప్రచారం కోసం ఆటో కొనుగోలు చేశాడు. తన అభిమాన నాయకుడైన రేవంత్ రెడ్డితోనే ఆటో ప్రారంభోత్సవం చేయించాడు. నాటి ఫోటోలను, వీడియోలను తన జీవితంలో అరుదైన జ్ఞాపకాలుగా సోషల్ మీడియాలో పోస్ట్ చేశాడు. పేదల పక్షం కాంగ్రెస్ జెండా.... అణగారిన వర్గాలకు మన నాయకుల అండ అంటూ పోస్టర్లు, ఫ్లెక్సీలతో ఊరూరా ప్రచారం చేశాడు. వచ్చిన ఆదాయంలోనే కొంత భాగం పార్టీ కోసం ఖర్చు చేస్తూ స్థానిక నేతలతో మమేకమై పార్టీ జెండా మోశాడు. పార్టీ అధికారంలోకి రావడానికి ప్రజా ఆశీర్వాదంతో పాటు దైవానుగ్రహం అవసరమని భావించాడు.ఈ నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే మోకాళ్లపై నడిచి వచ్చి దర్శనం చేసుకుంటానని దేవుళ్లకు మొక్కాడు. తెలంగాణ



రాష్ట్రంలోని అన్ని ప్రముఖ దేవస్థానాలకు పాదయాత్రగా వెళ్లి కొబ్బరికాయలు కొట్టాడు. రేవంత్ రెడ్డిని ముఖ్య మంత్రిగా చూడాలని ఆకాంక్షిస్తూ హైదరాబాదులోని గాంధీ భవన్ నుంచి కొండగట్టు ఆంజనేయస్వామి ఆలయానికి కాలినడకన వెళ్లి మొక్కు తీర్చుకున్నాడు. అలాగే యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహస్వామి కొండపైకి మెట్ల మార్గంలో మోకాళ్లపై నడిచి వెళ్లి కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని కోరుకున్నాడు. కాంగ్రెస్ పార్టీ పాలనలో రాష్ట్రం సుభిక్షంగా వర్ధిల్లాలని అహర్నిశలు తన వంతుగా దైవ అనుగ్రహం కోసం తపించాడు. వర్ధమాన్ కోట గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు ఆకుల. బుచ్చిబాబు సహకారంతో ఉమ్మడి నల్లగొండ జిల్లా రాష్ట్ర నేతలు కోమటిరెడ్డి బ్రదర్స్, పటేల్ రమేష్ రెడ్డి గెలుపును ఆకాంక్షిస్తూ పాదయాత్రలు చేపట్టాడు. దాదాపు నాలుగేళ్లుగా ఎక్కని గుడి మెట్టు లేదు .... మొక్కని దేవుడు లేడు అన్నట్టుగా నిరంతరం పార్టీ శ్రేయస్సు కోసం తపించాడు. ఎట్టకేలకు అంతిమంగా తన చిరకాల కోరిక రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి కావడంతో నెరవేరిందని ఆనందపడ్డాడు. ఈ నేపథ్యంలో ఈ రోజు మళ్లీ తన అభిమాన నాయకుడిని సీఎం హోదాలో ప్రత్యక్షంగా చూడాలని ఉప్పల్ నుంచి ప్రజాభవన్ కు పాదయాత్ర చేశాడు. ఆయన స్ఫూర్తిగా తన వంతు ప్రజాసేవ కోసం పాడుపడతానని ఈ సందర్భంగా సతీష్ విలేకరులకు చెప్పాడు. కాంగ్రెస్ పార్టీ పాలనలో సకాలంలో వర్షాలు కురిసి ,ప్రజలు సుఖశాంతులతో వర్ధిల్లాలని మరోసారి కాలినడకన భద్రాచల రామచంద్రమూర్తిని దర్శించుకుంటానని చెప్పాడు. తనకు అనునిత్యం సంపూర్ణ సహాయ సహకారాలు అందించిన ఆకుల .బుచ్చిబాబు, పటేల్ రమేష్ రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపాడు. రానున్న పార్లమెంటు ఎన్నికల్లో రేవంత్ రెడ్డి, కోమటిరెడ్డి బ్రదర్స్ నాయకత్వంలో అత్యధిక స్థానాలు సాధించి కేంద్రంలో ప్రభుత్వం ఏర్పాటు చేయాలని ఆకాంక్షించాడు.

## దశదినకర్మకు హాజరైన మాజీ ఎమ్మెల్సీ కర్నే ప్రభాకర్, జాజుల శ్రీనివాస్



సంస్థాన్ నారాయణపురం, మార్చి 20, (ప్రజాజ్యోతి) : సంస్థాన్ నారాయణపురం తాజా మాజీ సర్పంచ్ సికిల మెట్ల శ్రీహరి తండ్రి ఆర్.ఎం.పి వైద్యుడు సికిలమెట్ల నారాయణ దశదినకర్మ బుధవారం మండల కేంద్రంలో జరిగింది. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి పలువురు నివాళులు అర్పించారు. మాజీ సర్పంచ్ శ్రీహరి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ కర్నె ప్రభాకర్, బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్ గౌడ్, ఎంపీపీ గుత్తా ఉమా ప్రేమ్చందర్ రెడ్డి, స్ఫూర్తి కళాశాలల చైర్మన్ రాపర్తి సురేష్ గౌడ్, గౌడ సంఘం రాష్ట్ర నాయకుడు కొండ గిరి గౌడ్, రాసాల యాదయ్య, నీళ్ల లింగస్వామి గౌడ్, కాంగ్రెస్ నాయకులు ముద్దాంగుల నరసింహ, ఉప్పల లింగస్వామి, మాజీ సర్పంచ్ కొండ్రెడ్డి నరసింహ, వట్టి కోట శేఖర్, చిలువేరు కృష్ణ, గునిగంటి రాజు, బద్దుల యాదగిరి ,ఉప్పల నాగరాజు, విడం సాయి కిషోర్, సికిలమెట్ల సాయి తదితరులు పాల్గొన్నారు. అనంతరం దిగవంగత పత్రిక విలేఖరి కర్నాటి చందర్ వర్ధంతి కార్యక్రమంలోనూ నేతలు, విలేకరులు పాల్గొని నివాళులర్పించారు.



## వద్దన్నా కాంగ్రెస్‌కు పట్టం కట్టేలా ప్రజా రంజకంగా ఉంటుంది మా పాలన

**మంత్రి కోమటిరెడ్డి**




మిర్యాలగూడ, మార్చి 20, ( ప్రజా జ్యోతి ): టిఆర్ఎస్ ప్రభుత్వంలా తమది మాటల ప్రభుత్వం కాదని, చేతల ప్రభుత్వమని రాష్ట్ర రోడ్లు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి అన్నారు. మిర్యాలగూడ మండలంలోని వెంకటాద్రిపాలెం వద్ద విలేకరులతో మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా ప్రభుత్వం అని, నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉంటూ అభివృద్ధి కార్యక్రమాలు కొనసాగిస్తున్నామన్నారు. వంద రోజుల్లో ఇచ్చిన 6 గ్యారంటీలు అమలు చేశామని, మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలను అమలు చేస్తామని అన్నారు. వంద రోజుల్లోనే 100 రోడ్ల నిర్మాణానికి సన్నాహాలు జరిపామని అన్నారు. రాష్ట్ర అభివృద్ధి కోసం కేంద్రం నుండి వేలకోట్ల నిధులు తీసుకు వస్తామన్నారు. 30 వేల కోట్ల నిధులతో హైదరాబాద్ లో రీజనల్ రింగ్ రోడ్డు నిర్మాణం చేపడుతున్నామన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో తామంతా రాష్ట్ర అభివృద్ధి కోసం సమిష్టిగా రోజుకు 20 గంటలు పని చేస్తున్నామని అన్నారు. అభివృద్ధి అంటూ మాయమాటలు చెప్పిన కేసీఆర్ సర్కార్ రాష్ట్రం నెత్తిన తొమ్మిది లక్షల కోట్ల అప్పుల భారం మోపిందన్నారు. కనీసం పాఠశాలల్లో మరుగుదొడ్ల నిర్మాణం చేపట్టాలని గత ప్రభుత్వ చేతకానితనాన్ని మానవ హక్కుల కమిషన్, హైకోర్టు బహిర్గతం చేశాయని అన్నారు. నల్లగొండ జిల్లాను అభివృద్ధిలో వెనకకు నెట్టిన టిఆర్ఎస్ మాజీ మంత్రి ఒకరు కాంగ్రెస్ నాయకుల పై బురదజల్లే ప్రయత్నం చేయడం సిగ్గుచేటు అన్నారు. తెలంగాణ సాధన కోసం ఉద్యమకారునిగా మంత్రి పదవిని త్యాగం చేసిన చరిత్ర తనదని అన్నారు. అభివృద్ధిలో తెలంగాణ రాష్ట్రాన్ని ముందంజలో ఉంచి వద్దన్నా కాంగ్రెస్ కే ఓటు వేసి పట్టం కట్టేలా ప్రజా రంజక పాలన కొనసాగిస్తామని అన్నారు. ఆయన వెంట ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి, డిసిసి అధ్యక్షుడు కే శంకర్ నాయక్, రాష్ట్ర నాయకులు దీరావత్ స్కైలాబ్ నాయక్, పాశం రామ్ రెడ్డి, గాయం ఉపేందర్ రెడ్డి, తమ్మడబోయిన అర్జున్, పొదిల శ్రీనివాస్, కాంగ్రెస్ నాయకులు,బిఎల్ఆర్ బ్రదర్స్ పాల్గొన్నారు.

# మున్సిపల్ చైర్‌పర్సన్‌పై నెగ్గిన అవిశ్వాస

**తిరుమలగిరిని మోడల్ మున్సిపాలిటీగా అభివృద్ధి చేస్తా : తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామెల్**





తిరుమలగిరి మార్చ్ 20 (ప్రజా జ్యోతి): తిరుమలగిరి మున్సిపాలిటీ సూర్యాపేట జిల్లాలోనే మోడల్ మున్సిపాలిటీగా అభివృద్ధి చేస్తానని తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామెల్ తెలిపారు బుధవారం నాడు మున్సిపల్ కార్యాలయ ఆవరణలో అవిశ్వాస తీర్మానం నెగ్గిన అనంతరంకౌన్సిలర్లతో కలిసి ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ,సూర్యాపేట జిల్లాలో నూతనంగా ఏర్పడ్డ మున్సిపాలిటీల అన్నిట్లోనూ తిరుమలగిరిని ప్రత్యేకంగా అభివృద్ధి కోసం నిధులను మంజూరు చేయించి మోడల్ మున్సిపాలిటీగా తీర్చిదిద్దడానికి ప్రత్యేక చొరవ చూపెడతానని గత ప్రభుత్వంలో తిరుమలగిరి మున్సిపాలిటీ తో పాటు మండలం అభివృద్ధికి ఆమడ దూరంలో ఉందని ఆయన అన్నారు మున్సిపాలిటీలకు నిధులు లేక నిరసించిపోయిందని అని చెప్పారు ప్రస్తుతం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజాపాలన ప్రభుత్వమని ప్రజలతోపాటు గ్రామ మండల మున్సిపాలిటీల అభివృద్ధి కోసం ప్రత్యేక ప్రణాళికను రూపొందించి నిధులు మంజూరు చేస్తారని ఆయన చెప్పారు తమది ప్రజాపాలన ప్రభుత్వమని ఈ ప్రభుత్వం ప్రజల కోసమే పనిచేస్తుందని ఆయన చెప్పారు తాను తిరుమలగిరి మున్సిపల్ చైర్మన్ తో పాటు వైస్ చైర్మన్ పై ప్రవేశపెట్టిన అవిశ్వాస తీర్మానంతో తనకు ఎలాంటి సంబంధం లేదని చెప్పారు కౌన్సిలర్లే గత పాలకవర్గం ఒంటెద్దు పోకడ అవినీతి పాలన మూలంగా విసిగి వేసారి పోయి వారే కడుపు మండి అవిశ్వాస తీర్మానం పెట్టారు తప్ప అందులో తమ ప్రమేయంతో పాటు ఎవ్వరిని ఒత్తిడికి గురి చేయలేదని ఆయన చెప్పారు ఇకనైనా ఒత్తిడికి గురి చేసినట్లు ఆరోపణలు చేస్తే సహించేలేదని చెప్పారు. ప్రస్తుతం మున్సిపల్ కౌన్సిలర్ తోపాటు అధికారులకు సిబ్బందికి స్వేచ్ఛ లభించిందని ఆయన చెప్పారు. మున్సిపల్ చైర్మన్ తో పాటు వైస్ చైర్మన్ పై అవిశ్వాస తీర్మానానికి మద్దతు పలికి విజయం సాధించిన కౌన్సిలర్లతోపాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు అందరికీ ఆయన ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ విలేకరుల సమావేశంలో కౌన్సిలర్లుఎల్సో జ్ నరేష్ మొగుళ్ళ జితేందర్ బత్తుల శ్రీనివాస్, చాగంటి అనసూయ రాములు కుదురుపాక శ్రీలత రాములు. పత్తెపరం సరిత నాగార్జున కేసిడి సరళ యాదవ రెడ్డి కన్నెబోయిన రేణుక లక్ష్మయ్య చిరబోయిన హనుమంతు ,గిల కత్తుల ప్రియలతా రాము గౌడ్ పొన్న రాజ్యలక్ష్మి , భాస్కర్ నాయక్ తోపాటు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు



ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం గేటుకు వెలిసిన ఈసి ప్రకటన.... ఎన్నికల కోడ్ అమలవుతున్న నేపథ్యంలో క్యాంపు కార్యాలయంలో ఎలాంటి రాజకీయ ప్రసంగాలు సమావేశాలు సభలు ఏర్పాటు చేయ రాదంట బుధవారం మిర్యాలగూడ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం గేటుకు బ్యానర్ అతికించారు...

## కుటుంబ, ఆర్థిక కలహాలతో వ్యక్తి ఆత్మ హత్య

మిర్యాలగూడ, మార్చి 20, ( ప్రజా జ్యోతి): కుటుంబ కలహాలు ఆర్థిక ఇబ్బందుల నేపథ్యంలో మనస్థాపంతో వ్యక్తి ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన బుధవారం పట్టణంలోని శాంతినగర్ లో చోటుచేసుకుంది. టూ టౌన్ పోలీసుల కథనం మేరకు మృతుడు గోలి శ్రీనివాస్(43) సాఫ్ట్ వేర్ ఉద్యోగిగా పనిచేస్తూ వర్క్ ఫ్రం హోం నేపథ్యంలో ఇంటి వద్దనే ఉంటున్నాడని, ఇటీవల కాలంలో తలెత్తిన ఆర్థిక ఇబ్బందులు కుటుంబ కలహాల నేపథ్యంలో మనస్థాపానికి గురై ఇంట్లో ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డడని, మృతుని బంధువుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.




## అబివృద్ధి చూసి ఆశీర్వదించండి

అడ్డగూడూరు మార్చి 20 ప్రజా జ్యోతి న్యూస్ ః: భువనగిరి పార్లమెంటు ఒక సారి ఎంపి అయి 5 ఏండ్లలో 9000 వేల కోట్లతో అబివృద్ధి చేసానని ఎవరు చేయని అబివృద్ధి చూసి ఆశీర్వదించాలని మాజీ పార్లమెంటు సభ్యులు, బిజెపి అభ్యర్థి బూర నర్సయ్య గౌడ్ అన్నారు. బుధవారం మండలకేంద్రంలో ఓ పంక్షన్ హాల్ లో ఏర్పాటు చేసిన వివిధ కులాల ప్రతినిధులతో సమావేశమై మాట్లాడారు. దేశంలో 400 పార్లమెంటు స్థానాలు బిజెపి కైవసం చేసుకుంటుంది అందులో భువనగిరి ఉండాలని కోరారు. ఎండిన వరి పంటలను పరిశీలించాను భూగర్భజలాలు లేక విద్యుత్ సరిగా లేక ఎండుతున్నాయి.వాగుల్లో ఇసుక తోడటంతోనే భూగర్భజలాలు వట్టిపోయాయని ఆరోపించారు. బిఆర్ఎస్ ప్రభుత్వం అవినీతి ఆరోపణలు ఎదుర్కొంటున్న తరుణంలో ప్రజలు కాంగ్రెస్ ను ఆదరించినట్టు పేర్కొన్నారు. పార్లమెంటు ఎన్నికల్లో బిఆర్ఎస్ కు ఓటేస్తే ఉపయోగంలేదు ,కాంగ్రెస్ కు వేస్తే అసెంబ్లీ ఎన్నికల్లో ఇచ్చిన హామీలు నెరవేర్చలేదు ,అందుకే బిజెపి కి ఓటు వేసి గెలిపించాలని కోరారు. బిఆర్ఎస్ నిర్మించిన యాదాద్రి నిర్మాణ ఎంత ,బిజెపి అయోధ్యలో నిర్మించిన రామాలయం ఖర్చు ఎంత అంటే ,యాదాద్రి ఖర్చునే ఎక్కువ అంటే దేవుని పేరుతో కూడా అవినీతి జరిగిందని ఆరోపించారు.ఈకార్యక్రమంలో బిజెపి తుంగతూర్తి నియోజకవర్గ కన్వీనర్ కడియం రామచంద్రయ్య, బిజెపి మండల పార్టీ అద్యక్షులు ననుబోతు సైదులు, జిల్లా నాయకులు కూరాకుల వెంకటేశ్వర్లు ,సీనియర్ వివిధ కులాల మండల అధ్యక్షులు వివిధ కులాల నాయకులు ,కార్యకర్తలు, ఆర్ ఎంపి వైద్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఆధార్ అనుసంధానం చేపట్టండి

**జిల్లా కలెక్టర్ ఎస్.వెంకట్రావు.**

సూర్యాపేట కలెక్టరేట్, మార్చి 20 (ప్రజాజ్యోతి) :జిల్లాలో మిగిలి ఉన్న ఉపాధి కూలీలా బ్యాంక్ అక్కౌంట్ కు ఆధార్ అనుసంధానం సత్వరమే చేయాలని జిల్లా కలెక్టర్ ఎస్.వెంకట్రావు సంబంధిత అధికారులను ఆదేశించారు.బుధవారం కలెక్టర్ కార్యాలయంలోని కలెక్టర్ ఛాంబర్ నందు డి ఆర్ డి ఓ సిబ్బంది పోస్టల్ అధికారులతో నిర్వహించిన సమావేశంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఉపాధి హామీ పథకంలో జాబ్ కార్డు ఉన్న వారికి వేసవి లో ఎక్కువ పనులు కల్పించాలని సూచించారు.జిల్లాలోని ఇంకా 8925 మంది ఉపాధి హామీ పథకం కూలీలకు ఆధార్ కు బ్యాంకు అకౌంటు అనుసందానం చేయవలసి ఉందని (ఎన్ పి సి ఐ),అట్టి పనులను సత్వరమే పూర్తి చేసి కూలీలకు సకాలంలో వేతనాలు అందే విధంగా చూడాలని జిల్లా పోస్టల్ సూపరింటెండెంట్ ను కలెక్టర్ ఆదేశించారు.ఈ సమావేశంలో డిఆర్డీఓ జి.మధుసూదన రాజు,పోస్టల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## 18 మంది హిజ్రాల బైండోవర్



తుంగతుర్తి మార్చి 20(ప్రజా జ్యోతి): ఈనెల 18 న సోమవారం తుంగతుర్తి మండల కేంద్రంలో గ్రూపులుగా విడిపోయిన హిజ్రాలు డబ్బులు వసూలు చేసుకునే క్రమంలో ఇరు వర్గాలకు చెందిన హిజ్రాలు గొడవ పడ్డారు. ఈ గొడవలో పాల్గొన్న ఇరు వర్గాల కు చెందిన 18 మంది హిజ్రాలని బుధవారం తుంగతుర్తి పోలీసులు అరెస్ట్ చేశారు. జన వాసాలలో ఘర్షణపడి శాంతి భద్రతలకు విఘాతం కల్పించిన వారి పై కేసు నమోదు చేసి తాసిల్దార్ చామాల రమణా రెడ్డి ఎదుట బైండోవర్ చేసినట్లు ఎస్సై ఏడుకొండలు తెలిపారు. ఈ సందర్భంగా సీఐ శ్రీనివాస్ నాయక్, ఎస్సై ఏడుకొండలు హిజ్రాలకు కౌన్సిలింగ్ ఇస్తూ హిజ్రాలు చదువు కొని సమాజంలో గౌరవంగా బతకాలని కోరారు.శుభకార్యాలు, వ్యాపార సంస్థల వద్దకి గుంపులుగా వెళ్లి యాచన పేరుతో డబ్బు వసూళ్లకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ భగవాన్, హెడ్ కానిస్టేబుల్ సుధాకర్ ఉన్నారు.



## వివిధ కులసంఘాల నేతలతో ఆత్మీయ సమ్మేళనం

**బిజెపి పార్లమెంట్ అభ్యర్థి బూర నర్సయ్య గౌడ్**

అడ్డగూడూరు మార్చి 20 ప్రజా జ్యోతి న్యూస్: భారతీయ జనతా పార్టీ అభ్యర్థి బూర నర్సయ్య గౌడ్ బుధవారం రోజు అడ్డగుడుర్ మండలంలో రఘురామ ఫంక్షన్ హాల్ లో జరిగిన వివిధ కుల సంఘాల ఆత్మీయ సమావేశం లో ముఖ్యఅతిథిగా హాజరయ్యారు బీసీ కులమైన తనను పార్లమెంట్ ఎన్నికలలో అన్ని కుల సంఘాల నేతలు ఏకతాటి మీదికి వచ్చి తనను ఎంపీగా గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. దేశంలో నరేంద్ర మోడీ హవా కొనసాగుతుందని అన్ని కులాలకు ,చేతి వృత్తులకు,కుల వృత్తుల వారికి మహిళలకు సబ్బండ వర్గాలకు న్యాయం జరగాలంటే అది బిజెపితోనే సాధ్యమని వచ్చే పార్లమెంటు ఎన్నికలలో భువనగిరి ఎంపీగా తనను గెలిపిస్తే మూడోసారి నరేంద్ర మోడీ ప్రధానమంత్రి అయి దేశ కీర్తి ప్రతిష్టలు ప్రపంచ స్థాయికి మరింత చేరువతాయని కొనియాడారు ఈ కార్యక్రమంలో బిజెపి తుంగతుర్తి నియోజకవర్గ ఇన్చార్జి కడియం రామచంద్రయ్య, బీజేవైఎం స్టేట్ కమిటీ మెంబర్ రాము యాదవ్, బిజెపి మండల అధ్యక్షుడుననుబోతు సైదులు,నియోజకవర్గ కన్వీనర్ కాప రవి, కో కన్వీనర్ కూరాకుల వెంకటేశ్వరరావు వివిధ కుల సంఘాల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## వాహనాల ముమ్మర తనిఖీలు



సంస్థాన్ నారాయణపురం, మార్చి 20, (ప్రజాజ్యోతి) : పార్లమెంటు ఎన్నికల నిబంధనలో భాగంగా పోలీసులు ముమ్మరంగా వాహనాలను తనిఖీ చేస్తున్నారు. సంస్థ నారాయణపురం మండల కేంద్రంలోని శివాలయం వద్ద బుధవారం సాయంత్రం స్థానిక ఎస్సై జగన్ ఆధ్వర్యంలో వాహనాలను ముమ్మరంగా తనిఖీలు చేశారు. ఎన్నికల నిబంధనలు అందరూ పాటించాలని, మద్యము డబ్బు సరఫరా చేస్తే చర్యలు తీసుకుంటామని ఎస్సై జగన్ హెచ్చరించారు.

## గత అసెంబ్లీ ఎన్నికల కంటే పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్‌కు ఎక్కువ ఓట్లు రావాలి

మహేందర్ గౌడ్



రాజపేట, మార్చి 20 (ప్రజా జ్యోతి ) గత అసెంబ్లీ ఎన్నికల్లో పోలింగ్ అయినా ఓట్ల కంటే వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి అధికంగా ఓట్లు వచ్చేలా ప్రతి కార్యకర్త, నాయకులు, ప్రతినిధులు కృషి చేయాలని రాజపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నమిల మహేందర్ గౌడ్ అన్నారు. బుధవారం రాజపేట మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ విస్తృత సమావేశం ఏర్పాటుచేసి పార్లమెంట్ ఎన్నికల్లో గత ఎమ్మెల్యే ఎన్నికల్లో ఏ రకంగా అయితే మెజార్టీ ఇచ్చామో ప్రజా పాలనలో అంతకన్నా ఎక్కువ మెజార్టీ ఇచ్చే విధంగా గ్రామ శాఖ నాయకులు మండల నాయకులు అన్ని అనుబంధ అధ్యక్షులు మహిళా నాయకులు కృత నిశ్చయంతో ఉన్నారని మహేందర్ గౌడ్ తెలిపారు. రాష్ట్ర జిల్లా నియోజకవర్గ మండల గ్రామ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికల నిబంధనలను అతిక్రమిస్తే కఠిన చర్యలు

డీఎస్పి రాజశేఖర్ రాజు

హాలియా,మార్చి20 (ప్రజాజ్యోతి): ఎన్నికల నిబంధనలను అతిక్రమిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని మిర్యాలగూడ డి.ఎస్.పి రాజశేఖర్ రాజు తెలిపారు. పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో బుధవారం హాలియా పోలీస్ స్టేషన్ లో అనుముల త్రిపురారం నిడమనూరు మండలాలకు చెందిన రౌడీ షీటర్లకు కౌన్సిలింగ్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోలీసుల ముందస్తు అనుమతి లేకుండా ఎటువంటి చట్టవ్యతిరేక కార్యక్రమాలకు పాల్పడిన క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. గ్రామాల్లో అశాంతికి తావివ్వకుండా ఎన్నికలను నిర్వహించుకునే విధంగా సహకారం అందించాల్సిన అవసరం ఉందని సూచించారు. కేంద్రాల్లో ఎటువంటి ఘర్షణలకు దిగరాదని హెచ్చరించారు. కార్యక్రమంలో సిఐ జనార్దన్ గౌడ్, ఎస్సై లు సతీష్ రెడ్డి, గోపాలరావు, వీర శేఖర్ పలువురు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



# చెక్ పోస్టుల్లో నిఘా పెంచాలి

సీజర్ చేసిన ప్రతి దానికి రసీదు అందించాలి

జిల్లా అంతట పటిష్ఠ నిఘా.

జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఎస్ వెంకట్రావు.




సూర్యాపేట కలెక్టరేట్, మార్చి 20(ప్రజాజ్యోతి):లోక్ సభ ఎన్నికల నేపథ్యంలో జిల్లా అంతట పటిష్ఠ నిఘా పెంచాలని జిల్లా ఎన్నికల అధికారి ఎస్.వెంకట్రావు అధికారులను ఆదేశించారు. జిల్లా అంతట ఏర్పాటు చేసిన అన్ని చెక్ పోస్ట్ లలో గట్టి నిఘా పెంచాలని



అన్నారు. బుధవారం కలెక్టర్ కాన్ఫరెన్స్ హాల్ నందు జిల్లా ఇంటెలిజెన్స్ కమిటీ సమావేశం లో ఎస్పీ రాహుల్ హెగ్డే జిల్లా అదనపు కలెక్టర్ బి.ఎస్. లత, అదనపు యస్.పి. నాగేశ్వరరావుతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ బ్యాంకర్లు డిజిటల్ లావాదేవీలపై అలాగే బ్యాంక్ లావాదేవీలు రూ. 5 లక్షల నుండి 10 లక్షల వరకు జరిగే వాటిపై, పోస్టల్ శాఖ ద్వారా జరిగే లావాదేవీలపై గట్టి నిఘా ఉంచాలని, ప్రతిరోజు నివేదికను అందజేయాలని కలెక్టర్ సంబంధిత అధికారులకు ఆదేశించారు. ఎఫ్.ఎస్.టి, ఎస్.ఎస్.టి టీములు నిరంతరం చేయాలన్న నిగా లో ఉండాలన్నారు. చెక్ పోస్టుల వద్ద తనిఖీలు స్వాధీనం చేసుకున్న వాటికి తప్పకుండా రసీదు అందజేయాలని కలెక్టర్ తెలిపారు. ఎక్సైజ్ శాఖ టీమ్స్ నిరంతర పర్యవేక్షణ చేపట్టాలని అన్నారు. లిక్కర్ తో పాటు ఇతర మత్తుపదార్థాలను స్వాధీనం చేసుకోవాలని అన్నారు. జిల్లాలో నల్ల బెల్లం, బెల్టు షాపుల నిర్వహణ కట్టడి చేయాలని సూచించారు. జిల్లాలో విధి నిర్వహణలో ఉన్న టీములు, పోలీసు, ఎక్సైజ్, సిబ్బందికి దిశా నిర్దేశం చేశారు. మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ పకడ్బందీగా నిర్వహించాలని తెలిపారు. రెవెన్యూ పోలీస్ ఎక్సైజ్ శాఖ వారు సమన్వయంతో పని చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జడ్పీ సీఈఓ అప్పారావు, ఎక్సైజ్ పర్యవేక్షకులు లక్ష్మనాయక్, డి ఎఫ్ ఓ సతీష్ కుమార్, ఇన్కమ్ టాక్స్ అధికారి, డిసిఓ, లీడ్ బ్యాంకు మేనేజర్ బాపూజీ, పోస్టల్ సూపరెంట్, ఎలక్షన్ విభాగం పర్యవేక్షకులు శ్రీనివాసరాజు ఎన్నికల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# రఘునాథపురంలో ఘనంగా విజయ ఏకాదశి నగర సంకీర్తన

రాజపేట మార్చి 20 (ప్రజా జ్యోతి) యాదాద్రి భువనగిరి జిల్లా రాజపేట మండలం రఘునాథపురం గ్రామంలో మర్కుక్ శ్రీ శ్రీ శ్రీ యతీవర భావానంద భారతి స్వామి వారి అనుగ్రహంతో శ్రీ విశ్వనాథ గురుదేవుల ఆశీస్సులతో శ్రీ అదరాసు శ్రీధర శర్మ గారి పర్యవేక్షణలో పాండురంగ ఆశ్రమం కేంద్రంగా శతకోటి హరే రామ నామ జప యజ్ఞం పురస్కరించుకొని గ్రామ గ్రామానికి జరుగుతున్న ఏకాదశి నగర సంకీర్తనలు భాగంగా రఘునాథపురం భగవత్ సేవా సమాజం శాఖ ఆధ్వర్యంలో బుధవారం విజయ ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకొని ప్రియ భగవత్ భక్తులందరూ శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయం నుండి రామాలయం ప్రధాన వీధుల గుండా శివాలయ ప్రధాన వీధుల గుండా వెంకటేశ్వర స్వామి ఆలయం వరకు అత్యంత వైభవంగా హరే రామ నామ నగర సంకీర్తన చేయడం జరిగినది భగవద్ భక్తులందరూ అధిక సంఖ్యలో పాల్గొని అద్భుతంగా హరే రామ నామ నగర సంకీర్తన నిర్వహించి భగవన్నామం ప్రచారం గావించడం జరిగినది ఈ కార్యక్రమంలో చిలక లక్ష్మీనారాయణ దంపతులు, వల్లకటి బాబురావు ,సామల భాస్కర్ , బొడ్డుల వెంకటేశం బింగి శివరాజ్ , కటకం సంతోష్ ,చేన్న బాల సిద్ధులు, కటకం శ్రీనివాస్,



బెజగం ఆత్మలింగం ,బిజ్జాల ఈశ్వర్ ,ఉప్పల రమేష్, చెట్లపల్లి శ్రీధర్ ,దుదుక బాలాజీ ,బింగి అశోక్, రేగొండ వెంకటేశం, బూరేల శ్రీనివాస్ చిప్ప సుదర్శన్ మహేశ్వరం చంద్రమౌళి, బిజ్జాల నరసింహులు ,బొమ్మ వెంకటేశం, బల్ల వివేక్, కొండ సురేష్ ,బొడ్డు పాండరి, బల్ల నాగభూషణం, ఆడెపు శివ ,చేన్న నరసింహులు ,లోక శ్రీనివాస్, సామల రమేష్, భక్తులు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

# యువతిని టీజింగ్ చేసిన విషయంలో ఘర్షణ

రెండువర్గాలుగా దాడులు

ముగ్గురికి తీవ్రగాయాలు

మిర్యాలగూడ, మార్చి 20, (ప్రజాజ్యోతి ): విధులు ముగించుకొని ఇంటికి బయలుదేరుతున్న యువతిని టీజ్ చేసిన ఆటోడ్రైవర్, అడ్డుకున్న మరోయువకుడితో ఘర్షణ పడి, సుమారు 40మంది రెండు గ్రూపులుగా మారి పరస్పరం దాడులకు పాల్పడడం తో ముగ్గురు తీవ్ర గాయాలతో ఆసుపత్రి పాలైన సంఘటన మిర్యాలగూడ పట్టణంలో బుధవారం రాత్రి చోటు చేసుకుంది. మిర్యాలగూడ పట్టణంలోని ఓ భారీ షాపింగ్ మాల్ లో తుంగపాడు గ్రామానికి చెందిన యువతి సేల్స్ ఉమెన్ గా పనిచేస్తూ విధులు ముగించుకొని ఇంటికి వెళ్లేందుకు ఆటో ఎక్కుతుండగా, మరో ఆటో డ్రైవర్ ఆమెను ఈవ్ టీజింగ్ చేయడం ప్రారంభించాడు. యువతి ప్రయాణించే ఆటోలో ఉన్న ఓ యువకుడు ఇది పద్ధతి కాదంటూ మందలించటంతో వాగ్వాదం చోటుచేసుకుని ఘర్షణగా మారింది. ఇరువురు ఫోన్లలో తమ స్నేహితులను రప్పించడంతో సుమారు 40 మంది అక్కడికి చేరుకొని రెండు గ్రూపులుగా విడిపోయి చితకొట్టుకున్నారు. ఈ ఘర్షణలో రెండు గ్రూపులు చెందిన ముగ్గురు యువకుల తలకు గాయాలు కావడం తో పాటు సాగర్ రోడ్డులో ఉద్రిక్తత చోటు చేసుకోవడంతో ప్రజలు భయభ్రాంతులకు గురయ్యారు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటన స్థలానికి చేరుకొని లాఠీలకు పని చెప్పి రెండు గ్రూపులను చెల్లా చెదురు చేశారు. క్షతగాత్రులను ఆసుపత్రికి తరలించారు. యువత నుండి వివరాలు సేకరిస్తున్నారు. పూర్తి వివరాలు తెలియాల్సి వుంది

# బిజెపితోనే అభివృద్ధి సాధ్యం

**వేలకోట్ల తో ఈ ప్రాంత అభివృద్ధి చేసిన ఘనత నాది**
**కాంగ్రెస్ కు ఓటు వేస్తే దరిద్రాన్ని, అవినీతిని, కరువును కొనుక్కున్నట్టే**
**గల్లి నుండి ఢిల్లీ వరకు లేకుండా పోయిన బిఆర్ఎస్ పార్టీ**
**పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించిన ఎంపీ అభ్యర్థి బూర నర్సయ్య గౌడ్**



తుంగతుర్తి మార్చి 20 (ప్రజా జ్యోతి): కమలం పువ్వు గుర్తుపై ఓటు వేసి గెలిపిస్తే దేశంతో పాటు ఈ ప్రాంతం అభివృద్ధి సాధిస్తుందని భువనగిరి పార్లమెంట్ బిజెపి ఎంపీ అభ్యర్థి బూర నర్సయ్య గౌడ్ అన్నారు. బుధవారం తుంగతుర్తి నియోజకవర్గం కేంద్రంలో బిజెపి పార్టీ నూతన కార్యాలయాన్ని ఆ పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు సంకినేని వెంకటేశ్వరరావు తో కలిసి ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...అధికార కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను అమలు చేసే ఉద్దేశం లేదని అన్నారు. ప్రధాని నరేంద్ర మోడీ, ధర్మం, డెవలప్ మెంట్ కోసం పనిచేస్తున్నారని వారు పేర్కొన్నారు. కాంగ్రెస్ మాత్రం ఓట్లు, సీట్లు, నోట్ల కోసమే పనిచేస్తుందని ఆరోపించారు. అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ కు ఓటు వేస్తే ఆరు గ్యారంటీలను గాలికి వదిలేసారని, గతంలో ఉన్న సంక్షేమ పథకాలను కూడా అమలు చేయడం లేదని విమర్శించారు. గతంలో నేను ఎంపీగా ఉన్నప్పుడు సుమారు □9 కోట్ల రూపాయలతో ఈ ప్రాంతాన్ని అభివృద్ధి చేశానన్నారు. ఈ ప్రాంతంలో ఎయిమ్స్, కేంద్రీయ విద్యాలయం, పాస్ పోర్ట్ ఆఫీసు, ఎంఎంటిఎస్ తో పాటు వందల కిలోమీటర్ల జాతీయ రహదారిని తీసుకువచ్చి ఈ ప్రాంత అభివృద్ధిలో భాగస్వామి ని అయ్యానని అన్నారు. కాంగ్రెస్ ను నమ్మి తెలంగాణ ప్రజలు ఓటు వేస్తే ఎండిపోయిన పొలాలు, అడుగంటిన బోర్లు, కాలిన మోటర్ల తో రైతుల కంటనీరే కనిపిస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. మరోసారి వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ కు ఓటు వేస్తే దరిద్రాన్ని, అవినీతిని, కరువును కొనుక్కున్నట్టేనని ఎద్దేవా చేశారు. ఇక బీఆర్ఎస్ పార్టీ ఢిల్లీ నుండి గల్లీ వరకు లేకుండా రోజురోజుకు పేక మెడల కూలిపోతుందని అన్నారు. కాబట్టి వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్ కు ఓటు వేస్తే వృధా చేసుకున్నట్టేనని దానివల్ల కుటుంబాలకు గాని తెలంగాణ కు గాని ఈ భువనగిరి పార్లమెంటు గాని అక్కెర రాకుండా పోతుందని అన్నారు. 2014లో మోడీ ప్రధానమంత్రి అయిన తర్వాత ప్రతి ఒక్క భారతీయుని తలెత్తుకొని తిరిగేలా చేయడంతోపాటు భారతదేశాన్ని విశ్వ గురువుగా చేశారని పేర్కొన్నారు. రానున్న రోజుల్లో మరోసారి మోడీ ప్రధానమంత్రి అయిన తర్వాత ఈ ప్రాంతం శశ్య శ్యామలంగా ఉండేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. అభివృద్ధి చేసే నాయకులను గుర్తించి కమలంపువ్వు గుర్తుపై ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా అధ్యక్షులు భాగ్యరెడ్డి,మండల అధ్యక్షులు గాజుల మహేందర్, నియోజకవర్గ ఇన్చార్జి కడియం రామచంద్రయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శి, మల్లెపాక సాయిబాబా, కిసాన్ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు గాయం ఝాన్సీ రాజిరెడ్డి, పార్లమెంటు నియోజకవర్గ కన్వీనర్ వీరస్వామి, అసెంబ్లీ కన్వీనర్ వెంకట్, రాష్ట్ర నాయకులు కాపు రవి, కంచర్ల నరసింహారెడ్డి, పులి పంపుల సైదులు, కత్తుల నరేష్, బిజెపి మండల పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## లారీ ఢీకొని గుర్తుతెలియని వృద్ధురాలు మృతి

మిర్యాలగూడ, మార్చి 20, ( ప్రజా జ్యోతి ): దైవ దర్శనానికి వెళ్తున్న గుర్తుతెలియని వృద్ధురాలని లారీ ఢీకొనడంతో అక్కడికక్కడే చనిపోయిన సంఘటన బుధవారం మిర్యాలగూడ మండలంలోని గూడూరు వద్ద చోటుచేసుకుంది. గూడూరు గ్రామంలో నూతనంగా నిర్మించిన సీతారామాంజనేయ స్వామి దేవాలయం విగ్రహ ధ్వజస్తంభ ప్రతిష్ట మహెూత్సవ పురస్కరించుకొని వేడుకలు జరుగుతుండగా దేవాలయం ను దర్శించుకునేందుకు 60 సంవత్సరాల గుర్తుతెలియని వృద్ధురాలు అద్దంకి -నార్కట్ పల్లి రోడ్డు దాటుతుండగా మిర్యాలగూడ నుండి గుంటూరు వైపు వెళ్తున్న లారీ ఢీకొట్టడంతో లారీ కిందపడి వృద్ధురాలు అక్కడికక్కడే మృతి చెందింది. సంఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు టూరల్ ఎస్సై కే నరేష్ తెలిపారు.

## నిబంధనలకు విరుద్ధంగా ఆటోలో ప్రయాణికులను ఎక్కిస్తే కఠిన చర్యలు



**ఎస్సై రామఆంజనేయులు**

మఠంపల్లి మార్చి 20 ప్రజా జ్యోతి: మఠంపల్లి మండల పరిధిలోని పరిమితికి మించి ఆటోలో ఎక్కువ మొత్తంలో ప్రయాణికులులను ఎక్కించుకొని నిర్లక్ష్యంగా, ప్రమాదకరంగా ఆటోలను నడిపితే కఠిన చర్యలు తప్పువు అని బుధవారం వాహనాల తనికెల్లో భాగంగా ఎస్ఐ రామాంజనేయులు అన్నారు.

## ఎన్నికల పెండింగ్ బిల్లులు చెల్లించండి

నిడమానూరు, మార్చి 20(ప్రజాజ్యోతి):గత అసెంబ్లీ ఎన్నికల పెండింగ్ బిల్లులను వెంటనే విడుదల చేసేలా చర్యలు తీసుకోవాలని డిప్యూటీ కలెక్టర్స్ అసోసియేషన్, తెలంగాణ తహశీల్దార్స్ అసోసియేషన్లు సీఈవోని కోరాయి. బుధవారం సీఈవో వికాస్ రాజ్ని అధ్యక్ష కార్యదర్శులు వి.లచ్చిరెడ్డి, కె.రామకృష్ణ, తెలంగాణ తహశీల్దార్స్ అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు ఎస్.రాములు, రమేష్ పాక కలిశారు. ఈ మేరకు వినతిపత్రాన్ని ఆయనకు రెండు సంఘాలు సంయుక్తంగా సమర్పించాయి. అసెంబ్లీ ఎన్నికలకు సంబంధించిన బడ్జెట్ మంజూరైనప్పటికీ నేటికీ అందలేదని గుర్తు చేశారు.మరోవైపు లోక్‌సభ ఎన్నికలకు సంబంధించిన నోటిఫికేషన్ సైతం వచ్చిందన్నారు. బడ్జెట్ లేకపోవడంతో ఎదురయ్యే ఇబ్బందులను వివరించారు. పాత బడ్జెట్‌ను వెంటనే అందేలా చర్యలు తీసుకోవాలని కోరారు. మరో వైపు తహశీల్దార్లకు సంబంధించిన అద్దె వాహనాల బిల్లులు కూడా మంజూరైనప్పటికీ పెండింగ్‌లోనే ఉన్నాయన్నారు. ఆర్థిక సంవత్సరం కూడా ముగిసేందుకు మరో పది రోజులే మిగిలిందన్నారు. ఫైనాన్సియల్ ఇయర్ ముగియక ముందే పాత బిల్లులను క్లియర్ చేయాలని కోరారు.





## ప్రశాంతంగా ముగిసిన మత్స్యశాఖ సొసైటీ ఎన్నికలు

మఠంపల్లి మార్చి 20 ప్రజా జ్యోతి: మఠంపల్లి మండల కేంద్రంలో మత్స్య పారిశ్రామిక సహకార సంఘం ఎన్నికలు స్థానిక ఎన్నికలు లాగా తలపించాయి చింతల చంద్రయ్య బావి కి సమీపంలో ముదిరాజ్ ల సొసైటీ భవన్లో బుధవారం ఉదయం నుండి ఎన్నికలు సజావుగా జరిగాయనీ ఎన్నికల అధికారి అశోక్ ప్రిసైడింగ్ అధికారి డి నాగేశ్వరరావు తెలిపారు.సంఘంలో మొత్తం 281 మంది సభ్యులు ఉండగా అందులో పది మంది ఇప్పటికీ కాలం చేశారని సమాచారం పోలింగ్ లో 237 మంది తమ ఓటు హక్కును వినియోగించుకోగా అందులో 19 ఓట్లు చల్లనివిగా గుర్తించారు.గురువారం గెలుపొందిన 9మంది అభ్యర్థులలో అధ్యక్షులు ఉపాధ్యక్షులు కార్యదర్శి కోశాధికారులను ఎన్నుకోవడం జరుగుతుందని మత్స్యశాఖ అధికారి అశోక్ తెలిపారు.

